Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 239 Issue No : 239 | బుధవారం Wednesday | ఏప్రిల్ 15, 2026 15 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## సమాచార శాఖలో దొంగలు పడ్డారా..

- దొంగలే సమాచార శాఖ లో ఉన్నారా..
- అక్రిడేషన్ జీవో ఇచ్చింది అందరికేనా...కొందరికే నా..
- కాసులిస్తే కార్డులకు కొదవ ఉండదా..
- సమాచార శాఖ కార్యాలయాల్లో రోజు వేడుకలు కూడా జరుగుతాయా..
- పత్రికా సంపాదకులలో కూడా తేడాలుంటాయా..
- ఆర్ ఎన్ ఐ వచ్చి ఆరు రోజులైన ఆరు నెలలైన అడ్డంకులు ఉండవా..
- సమాచార శాఖ పరిధిలో చిన్న పెద్ద పత్రికలే ఉన్నాయి..
- మరి మీడియం సృష్టి కర్త ఎవరూ..
- లేని కొత్త చట్టం ఎక్కడ ఎలా పుట్టింది..
- అనంతపురంలో తిరస్కరిస్తే ఎన్టీఆర్ జిల్లాలో అక్రిడేషన్ ఇస్తారా...
- ఎడిషన్ లేక పోయినా... పేపర్ సమర్పణ లేకున్నా కార్డులు ఇవ్వొచ్చా...
- రాష్ట్రం ది ఒక దారి... ఎన్టీఆర్ జిల్లా కు వేరే దారి ఉందా..
- దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దు కోవడం ఇదేనా..
- పదవి విరమణ కాబట్టి పచ్చనోట్లు దోచుకోవాలా..
- ముఖ్యమంత్రి కులం అయితే ఎన్ని మాయలైన చెయొచ్చా..
- కుల బలం ఉంటే ఎన్ని కానీ పనులైన చెయొచ్చా..
- ప్రసాదాల పంపిణీ లాగా అక్రిడేషన్ కార్డులు పంపిణీ చేస్తారా..
- ఆర్జేడీ నిర్లక్ష్యమా అవినీతి లో వాటా లున్నాయా..
- అక్కడా ఆ అవినీతే ..ఇక్కడా అవినీతేనా..
- మనిషి...మనిషికొక న్యాయం ఉంటుందా..
- న్యాయమన్నది అందరికి ఒకటి కాదా..
- ఐఎఎస్ లను వెర్రి వారిని చేస్తుంటే..
- జిల్లా కలెక్టర్ నే బురిడీ కొట్టించేస్తుంటే..
- కార్డు కార్డులో ఒక కొత్త కథ ఉంటుందా..
- అక్రిడేషన్ లు అంగడిలో సరుకులు అయ్యాయా..
- డైరెక్టర్ గారు ఏమిటండి ఈ అవినీతి..
- ఎన్టీఆర్ జిల్లా సమాచార శాఖ తీరే వేరుగా..
- ఏమిటా కార్డుల కథ...కార్డుల వెనుక ఉన్న కాసుల కథ..

వచ్చే సంచికలో...




# స్వర్ణలత జీవితం.. స్వర్ణమయం..

- కులమొకటి...మతమొకటి..
- హిందు మతం పేరుతో ఉద్యోగం..

(రామ మోహన్ రెడ్డి)

హిందూధర్మం భారతదేశంలో జన్మించిన ఒక ఆధ్యాత్మిక సాంప్రదాయం. హిందూ ధర్మం అతి పురాతన సంస్కృతి. దీనినే 'సనాతన ధర్మం' అని కూడా తరచు వ్యవహరించడం జరుగుతుంది. ధర్మం అనగా ఆచరణీయ కార్యం. మతమనగా అభిప్రాయం . హిందూ అనే పదమును పార్శీలు మొదట వాడేవారు, హిందు అనే పదానికి పార్శీ భాషలో సింధు అని అర్థం.

2 పేజీలో..

- ఆచరణలో అంతా క్రిస్టియన్ మతం
- ఆమె వివాహం క్రిస్టియన్ ఆచారాం లోనే..
- ఆమె కుమారుడు వివాహం క్రిస్టియన్ ఆచారం లోనే..
- హిందువులు కష్టం తో జీతాలు తింటూ...
- క్రిస్టియన్ మత ప్రచారంలో ముందుకు వెళ్తు..
- ముప్పై నాలుగేళ్ళ పాటు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ...
- 1992లోనే ఆమె మతం పై ఫిర్యాదు చేసిన అదే శాఖ ఉద్యోగి...
- ఎన్నో ఫిర్యాదులు అయినా అధికారుల అండ దండలు..
- నేటికీ ఆమెదే హవ్వా..
- ఆమె జోన్-2 ఆర్జేడీ..హెడ్ ఆఫీస్ లో అడిషనల్ డైరెక్టర్ గా ఇంఛార్జ్..
- ఆ వాహనం ఎక్కడుందో ,ఎక్కడ తిరుగుతుందో తెలియదు..
- అయినా ఆ వాహనానికి అన్ని అలవెన్స్ లు డ్రా..
- ఆమె మతం అభిమతమే వేరు..
- ఆమె సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత..

## అంతా నా ఇష్టం..

ఏంఫ్యానల్ మెంట్ చేస్తే చేస్తా లేదంటే లేదు..

- ఆ ఐదు సంవత్సరాలు ఏమి చేశారు..
- డైరెక్టర్ చెబితే చేయాలని ఉందా..
- అయిన వారికి,అమ్మ్యామ్యా ఇస్తే ఓకే..
- ప్రశ్నిస్తే పక్కాగా పగ బెట్టుకోవడం
- ఆశ్రీనివాస్ చెప్పిందే వెదమట
- కూటమి ప్రభుత్వ పాలనపై అయిష్టంతోనే
- ఆ పి ఆర్వో నందంటే నంది..అంటే..నేనట..
- ఆమెను పొగడాలి...వంగి వంగి దండాలు పెడితే ఓకే...
- లేదంటే తక్కువ చేసి మట్లాడటం..
- సమాచార శాఖకే మాయని మచ్చ లాగా..
- సంపాదకుల నెత్తి మీద గుది బండలాగా అయ్యి...
- బడాయి మాటలు... బుద్ధి తక్కువ గా మాట్లాడటం...
- అందుకే ఐఎఎస్ లు కూడా ఆ శాఖ అంటే హడలెత్తుతూ..
- ఆరు నెలలకె అమ్మో అంటుంటే...
- కాసులే ప్రధానం... కర్తవ్యం తరువాతే..
- ఆమే వారిరువురు రూల్ రూటే సఫరెటు..
- సంపాదకులను చావు బ్రతుకులు కు చేర్చే విదంగా..
- ఆ ముఖ్యమంత్రి ని ముంచేశారు..
- ఈ .ముఖ్యమంత్రి ని ముంచేయ బోతున్నారు.
- ఉన్నతాధికారులు దృష్టి సారించక పోతే..
- సమాచార శాఖ సమాచారమే గల్లంతు అవుతుందా..
- ఏమిటీ దారుణం...ఎందుకింత దుర్లభం..

పూర్తి వివరాలు వచ్చే సంచికలో..

## మతం కూడు పెడుతుందా..

- అవును నిజం..కాదంటే అబద్ధం
- ఓకే మతం అయితే ఎన్ని తప్పులైన చేయచ్చు..
- రాయలసీమ లో ఓ డీడీ పై అనేక ఫిర్యాదులు
- కోర్టుల్లో సైతం వ్యవవహారం ఉంది..
- విచారణ అధికారిగా నాటి డైరెక్టర్ నియమించి నా...
- అంతకు మునువు అనేక ఫిర్యాదులు చేసినా..
- మూడు సంవత్సరాలుగా పిర్యాదులన్ని బుట్టదాఖలు చేస్తూ..
- నిజ నిర్ధారణకు ముందుకు రాని వైనం
- ఇరువురు మతం అభిమతం ఒకటే..
- అందుకే అన్ని తప్పులు ఒప్పులు మారుతున్నాయి..
- ఇదేనా ఉద్యోగ ధర్మం..
- ఇదేనా ఈమె నీతి..
- ఇదెక్కడి న్యాయం..ఇక్కడే ఉందిగా అన్యాయం..
- అడిషనల్ డైరెక్టర్ గారు ఈ అన్యాయమేమిటమ్మా..
- డైరెక్టర్ గారు ఓ సారి పరిశీలించరా..
- ఏసీబీ అధికారులు ఉన్నట్లా లేనట్లా..
- విజిలెన్స్ నిద్రపోతుందా. మామూళ్ల మత్తులో ఉందా..
- ఏమిటా అవినీతి...ఎందుకింత నీతి లేని పాలన..

పూర్తి వివరాలు వచ్చే సంచికలో...



## ఢిల్లీ - డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రారంభించిన మోడీ

డెహ్రాడూన్ : ఢిల్లీ - డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రధానమంత్రి మంగళవారం ప్రారంభించారు. 213 కిలోమీటర్ల పొడవు, ఆరు లైన్లు, యాక్సెస్ కంట్రోల్‌తో కూడిన ఢిల్లీ -- డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను రూ. 12 వేల కోట్లకు పైగా వ్యయంతో నిర్మించారు.

- మిగతా 2లో..



## బీహార్ సిఎం పదవికి నితీష్ కుమార్ రాజీనామా

పాట్నా : బీహార్ ముఖ్యమంత్రి పదవికి నితీష్ కుమార్ రాజీనామా చేశారు. రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అతా హసనైన్ కి మంగళవారం మధ్యాహ్నం నితీష్ కుమార్ రాజీనామా పత్రాన్ని సమర్పించనున్నట్లు మంత్రి రామ్ కృపాల్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో దీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నితీష్ కుమార్ గవర్నర్ కు రాజీనామా

- మిగతా 2లో..

## క్వాంటం టెక్నాలజీకి అమరావతి లాంచ్ పాడ్

### దేశంలో తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ఆవిష్కరణ

- 45 లక్షల మందికి క్వాంటం, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ
- క్వాంటం మౌలిక సదుపాయాలతో రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం
- ఔషధాల నుంచి క్రయోజెనిక్స్ వరకూ పరిశోధనలకు కేంద్రంగా క్వాంటం వ్యాలీ
- ఎస్ఆర్ఎం, మేధాటవర్స్‌లోని 1 ఎస్,1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఓ సరికొత్త టెక్ అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ఆవిష్కృతమైంది. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, గన్నవరంలోని మేధా టవర్స్ వద్ద ఏర్పాటు చేసిన 1 ఎస్, 1 క్యూ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు.




క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్ పాడ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను ప్రారంభించిన అనంతరం క్వాంటం రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..''ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత మొట్ట మొదటి క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీని ప్రారంభించటం సంతోషంగా ఉంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ, మేథాటవర్స్‌లో 1 క్యూ పేరిట మరో క్వాంటం సిస్టం ఏర్పాటు చేశారు.

2 లో

## డీలిమిటేషన్‌పై కేంద్రానికి స్టాలిన్ ఫైనల్ వార్నింగ్

- వీధుల్లోకి వచ్చి పోరాడతామని హెచ్చరిక
- డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ఊరుకోబోమన్న స్టాలిన్
- పునర్విభజన ప్రక్రియ అశాస్త్రీయంగా ఉందని విమర్శ
- దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని వ్యాఖ్య

2 పేజీలో..



చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కేంద్ర ప్రభుత్వానికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామని ప్రకటించారు.

## ఇకపై పోలీసులకు కూడా ప్రత్యేక సెలవులు ..!

### రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా




**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** పండగలకు, పబ్బాలకు కుటుంబాలతో గడపలేక తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసు సిబ్బందికి ఊరటనిచ్చేలా ఎపి డిజిపి కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పుట్టినరోజు, పెళ్లి వేడుకలు వంటి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేస్తూ .... రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు.

2 పేజీలో..

# స్వర్ణలత జీవితం...స్వర్ణమయం..

## సంపాదకీయం

### యుద్ధోన్మాద మత్తు దిగితేనే....

# ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శు ద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెల్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హ్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హ్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరలు అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజువారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హ్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హార్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

---

మొదటి పేజీ తరువాయి

సింధూనది ఒడ్డున నివసించే వారిని అలా పిలిచేవారు కాని ఇప్పుడు వేదాలు, వాటికి సంబంధించిన మతాలను ఆచరించే వారినే హిందువు అని పిలుస్తున్నారు. హిందూమతం, దాని మూలాలు వేదకాలపు నాగరికతకు సంబంధించినవి.హిందూమతం ప్రపంచంలోనే అన్నింటికన్నా ప్రాచీనమైంది. ఈ జీవన విధానాన్ని అనగా హిందూధర్మాన్ని ఏ ఒక్కరో కనుగొన్నట్టు ఆధారాలు లేవు.జనసంఖ్య ఆధారంగా ఈ జీవనవిధానాన్ని పాటించే వారు ప్రపంచంలోనే మూడవ స్థానంలో ఉన్నారు. హిందువుల వేద సంపద అమూల్యమైనది. కొన్ని వేల సంవత్సరాల క్రితం నుంచి వస్తున్న వేదాలను చెప్పబడిన వాటిగా, గుర్తుంచుకోబడిన వాటిగా విభజించవచ్చు. ఈ వేదాలు వేదాంత శాస్త్రం, తత్వ శాస్త్రం, పురాణాలు, ధర్మాన్ని ఆచరించడానికి కావలసిన లోతైన జ్ఞానాన్ని విశదీకరిస్తాయి. సాంప్రదాయం ప్రకారం వేదాలు, ఉపనిషత్తులు అతి పురాతనమైనవి, ముఖ్యమైనవి, ప్రామాణికమైనవి. ఇంకా తంత్రాలు, ఆగమాలు, పురాణాలు, మహా కావ్యాలైనటువంటి రామాయణం, మహాభారతం కూడా ముఖ్యమైనవే. భగవద్గీత అన్ని వేదాల సారాంశముగా భావించబడుతోంది.

**ఇక క్రిస్టియన్ అంటే**

- ఏసు క్రీస్తు బోధనల ప్రకారం జీవించేవారిని క్రైస్తవులు అని అంటారు. పరిశుద్ధ గ్రంథం (హోలీ బైబిల్) క్రైస్తవుల పవిత్ర గ్రంథం.
- "హృదయశుద్ధి కలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు (మత్తయి 5:8)
- నీతికోసం హింసింపబడువారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది (మత్తయి 5:10)
- నరహత్య చేయరాదు. ఒకరిని మానసికంగా బాధపెట్టడంకూడా నరహత్యే."ఇలాంటి ధర్మా అధర్మములను ఆచరించే మార్గమును ఎంచుకుని దేవుని సేవ చేయుచు పలువురిని పీడించుట ఎంతవరకు సమంజసమో ఈ మతం ముసుగులో మందిని ఎడిపించే అధికారిని సమాధానం

చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇంతకీ ఎవరీ అధికారిణి... ఏమిటా కథ అంటే వివరాల్లోకి వెళితే...

స్వర్ణలత ఈ పేరు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సమాచార శాఖ అధికారులకు పెద్దగా పరిచయం అక్కర్లేనిది.మరి ముఖ్యంగా నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటు తరువాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఉన్న పత్రికా ప్రపంచం మొత్తం ఈ స్వర్ణలత పేరు ను తలవందే నిద్రపోనీ వారు ఎందరో ఉన్నారు కారణం గత ప్రభుత్వ హయాంలోని ఐదు సంవత్సరాలలో పత్రికల సంపాదకులను అత్యంత నీచంగా ,హేళనగ,చిన్న చూపు చూసి ఏంప్యానల్ మెంట్ అనే ప్రక్రియ కు చరమ గీతం పాడి అయిన వారికి ఆకులలో కానీ వారికి కంచంలో వడ్డించి ఎంతో మంది ఉసురు తీసిన గొప్ప అధికారిణి గా పేరు గడించదనే ఆరోపణలు బోలేడు వినిపిస్తున్నాయి. ధీనంతటికీ కారణం అనేక మంది చెప్పుకొస్తున్న తీరు చూస్తుంటే ప్రభుత్వాలు ,ప్రభుత్వాన్ని నడిపే రాజకీయ మేధావులు అత్యున్నత ప్రతిభా పాటవాలతో సివిల్ సర్వీస్ లో ఉన్న ఐఎఎస్ లు కూడా ఈ అధికారిని తెలిపి

తేటల ప్రదర్శన ముందు బొక్క బోర్లా పడ్డారన్న విమర్శలు లేక పోలేదు. కారణం ఈ అధికారిని స్వతహాగా హిందూ కుటుంబం లో పుట్టిన ఆమె క్రిస్టియన్ మతాన్ని స్వీకరించి హిందూ కులము లోని షెడ్యూల్ కాస్ట్ కింద ఉద్యోగంలో కి చేరి తన మతాన్ని దాచి అభిమతాన్ని అందరిపై నెట్టుతూ ముప్పై నాలుగు సంవత్సరాలు ప్రభుత్వాన్ని ఇటు హిందు సమాజాన్ని మోసాగిస్తూ లక్షల్లో ప్రజాధనాన్ని ,అందులో హిందువుల శ్రమను దోచుకుని దాచుకుని నేటి వరకు తింటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

ఇందుకు గల సాక్ష్యాలు బోలేడు ఉన్నట్టు కూడా తెలుస్తుంది. 1992లోనే అదే శాఖలో పనిచేసే ఓ ఉద్యోగి ఏకంగా తన కష్టార్జితంతో వచ్చే జీతంలో సగభాగం ఈమె మతానికి సంబంధించిన ఆధారాలు ,ఆమె తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం పై ఉద్యోగం చేస్తున్న విధానాల పై పోరాటం చేసి రాష్ట్ర పతి స్థాయిలో అనేక పిర్యాదులు చేసి అలసిపోయి చివరకి ఉద్యోగ విరమణ చేసి సంఘటనలు చోటు చేసుకున్న విషయాలు ఆలస్యంగా తెలియవస్తున్నాయి. అయితే ఇందులో ప్రదానంగా ఆమె మతం మారిందనే అభిప్రాయం సర్వత్రా చర్చ జరగడానికి ఆమె వివాహం కూడా హిందూ ధర్మం ప్రకారం కాకుండా క్రిస్టియన్ ఆచారం ప్రకారమే జరిగిందని అలాగే ఆమె కుమారుడు వివాహం కూడా క్రిస్టియన్ మత ఆచారం ప్రకారం జరిగిందనేది జగమెరిగిన సత్యమని దీనికి తోడు ఆమె ప్రస్తుత నివసిస్తున్న ఇంటి మీద జీసస్ ప్రార్ధన కోసం ప్రత్యేక మందిరం కట్టించి ఇచ్చి ప్రస్తుతం అక్కడే ప్రతిరోజు ప్రార్థనలు జరుగుతున్నట్లు తీవ్రమైన చర్చలు నడుస్తున్నాయి.

: ఇక కార్యాలయ నిర్వహణ విషయంలో ప్రభుత్వం విధులు,నిధులు కూడా దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఆమె సమాచార శాఖ జోన్2 రీజినల్ జాయింట్ డైరెక్టర్ గా ఉంటుండగా ఆమెకు ఒక ప్రభుత్వ వాహనం కేటాయించిగా గత ప్రభుత్వ హయాంలో అప్పటి సమాచార శాఖ కమిషనర్ టి.విజయకుమార్ రెడ్డి కూడా క్రిస్టియన్ మతం పట్ల ఆసక్తికరంగా ఉండటం తో స్వర్ణలత కు అడిషనల్ డైరెక్టర్ (ఫుల్ అడిషనల్ ఛార్జ్ )గా ఆదనపు బాధ్యతలు అప్పగించి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఒక వాహనం కేటాయించిన ఆర్జేడీ హోదా లో ఉన్న వాహనంకు సంబంధించి రవాణా ఖర్చులు ఇతర ఖర్చులు కూడా ప్రభుత్వ ఖజానా నుండి అప్పనంగా డ్రా చేసి వాడేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

**క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు: సుప్రీం కోర్టు**

భారత రాజ్యాంగం కల్పించిన షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) రిజర్వేషన్ల ప్రయోజనాలు కేవలం హిందూ, సిక్కు, బౌద్ధ మతస్థులకు మాత్రమే పరిమితమని దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది. మతం మారినా పాత హోదాను కొనసాగించవచ్చని భావించే వారికి షాక్ ఇస్తూ.. సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. క్రైస్తవ మతంలోకి మారి, ఆ మత ఆచారాలను పాటిస్తున్న వ్యక్తి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్సీ రిజర్వేషన్లను గానీ, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద రక్షణను గానీ పొందలేరని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఇలాంటి వివాస్పద విషయాలు అనేకం ఉన్నాయని ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపితే అసలు గుట్టు బైట పడే అవకాశాలు ఉన్నాయని పలువు భావిస్తున్నారు.

---

# క్వాంటం టెక్నాలజీకి అమరావతి లాంచ్ పాడ్

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రజలకు శు భాకాంక్షలు తెలియ చేస్తున్నాను. క్వాంటం సైన్స్ వంద ఏళ్లు పూర్తైన సందర్భంగా ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున దీన్ని సాకారం చేసుకుని చరిత్ర సృష్టించాం. విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నం అని చెప్పిన అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకుని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించుకున్నాం. క్వాంటం టెక్నాలజీని పరిశోధకులకు, కంపెనీలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచేలా ఈ టెస్ట్ బెడ్‌లను ఏర్పాటు చేయటంపై అందరికీ అభినందనలు. భారత తొలి ఓపెన్-యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీలతో పాటు అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తోన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. ఏక్యూవీ ని వేగంగా పూర్తి చేయటంలో సహకరిస్తున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్‌కు ధన్యవాదాలు. అమరావతిలో ప్రారంభమైన 1ఎస్ ,1 క్యూ క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టిఫై చేయడానికి కీలకం. దేశంలోని తొలి క్వాంటం కంప్యూటర్లకు ఆంధ్రప్రదేశ్ వేదిక అయినందుకు గర్విస్తున్నాను. ఐటీ రంగంలో కీలక పాత్ర పోషించిన తెలుగు గడ్డ ఇప్పుడు క్వాంటం టెక్నాలజీకి వేదికగా మారటం సంతోషదాయకం" అని ముఖ్యమంత్రి అన్నారు.

**క్వాంటం రంగంలో ఆత్మనిర్భర్‌గా ఆంధ్రప్రదేశ్**

"పారిశ్రామిక రంగానికి విద్యుత్ కీలకం, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ అంతే ముఖ్యం, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ ప్రధానం. క్వాంటం సాంకేతికతలో సాధికారిత సాధించిన దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశం ఉంటుంది. భారతీయ పరిశోధకులకు క్వాంటం హార్డ్‌వేర్ పరీక్షించేందుకు అమరావతి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ప్రధాన కేంద్రం అవుతుంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని అమరావతి 1 ఎస్ కంప్యూటర్ పరిశోధనలకు, మేధా టవర్స్‌లోని అమరావతి 1క్యూ కంప్యూటర్ పారిశ్రామిక వినియోగానికి తోడ్పడతాయి. అమరావతిలో ఏర్పాటైన ఈ రెండూ టెస్ట్ ఫెసిలిటీలు క్వాంటం టెక్నాలజీలో దేశ సామర్థ్యాన్ని పెంచాయి. కేవలం 8 నెలల్లోనే క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్సు ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చాయి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం కంప్యూటర్లను నిర్మించాలని నేను ఇచ్చిన సూచనల మేరకు ఇవి ఏర్పాటయ్యాయి. దేశానికి, ప్రపంచానికి కావాల్సిన క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు కూడా ఇక్కడే తయారు చేసేలా కార్యాచరణ చేపట్టాం. ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, పూణెలోని డీఆర్డీఓ సహా వివిధ సంస్థల భాగస్వామ్యంతో స్వదేశీ టెక్నాలజీతోనే ఈ క్వాంటం టెస్ట్ బెడ్‌లు సిద్ధమయ్యాయి. ఇక వ్యూహాత్మక టెక్నాలజీల్లో భారత్ ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని భావిస్తున్నాను. దేశీయంగానే క్వాంటం ఉపకరణాలు తయారు చేయటం ఆత్మనిర్భర్ కార్యక్రమంలో కీలకమైన అంశం. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో రూపొందించుకున్న 10 సూత్రాల్లో డీప్ టెక్ కూడా ఓ కీలకమైన అంశం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

**డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ**

"కృష్ణా నదీ తీరంలో ప్రజా రాజధాని అమరావతిని బ్లూ-గ్రీన్ సిటీగా కాలుష్యరహితంగా నెట్ జీరో కాన్సెప్టుతో నిర్మిస్తున్నాం. అమరావతిని శాశ్వత రాజధానిగా పార్లమెంటు చట్టబద్ధత కల్పించింది. తిరుపతిలో స్పేస్ సిటీ, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, గ్రీన్ హైడ్రోజన్, విశాఖలో మెడ్ టెక్, అనంతపురంలో సెమీ కండక్టర్ ఉత్పత్తి కేంద్రాలు అభివృద్ధి చేస్తున్నాం. డేటా సెంటర్ సహా, ఏఐ మౌలిక సదుపాయాలను కూడా త్వరలోనే ప్రారంభించబోతున్నాం. 15 బిలియన్ యూఎస్ డాలర్లతో గూగుల్ అతిపెద్ద పెట్టుబడిని ఏపీలో పెడుతోంది. ప్రతీ పౌరుడికీ ఏఐ లాంటి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలన్నదే మా లక్ష్యం. డిసెంబరు నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కూడా ప్రారంభం అవుతుంది. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్‌తో పాటు ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ ను తీసుకురావాలని ఆలోచన చేస్తున్నాం. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ ఎకోసిస్టమ్ ను ప్రోత్సహిస్తున్నాం. ఐఐటీ చెన్నై, ఐబీఎం, వైసర్ సంస్థల భాగస్వామ్యంతో 45 లక్షల మందిని ఏఐ, క్వాంటం, డేటా సెక్యూరిటీలో నిపుణులుగా తీర్చిదిద్దుతాం. సాంకేతికతను అనుసరించటం కాదు...ఆవిష్కరణల స్థాయికి ఏపి ఎదిగేలా చర్యలు చేపడుతున్నాం. కొత్త సంస్థలు, నైపుణ్యం, క్వాంటం మౌలిక సదుపాయాలతో రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఔషధాల ఆవిష్కరణ, వ్యవసాయ ఉత్పాదకత, రక్షణ పరిశోధన, లాజిస్టిక్స్, క్రయోజనిక్స్, ఫ్యాబ్రికేషన్, యాంప్లిఫైడ్ రీసెర్చ్ లాంటి రంగాల్లో వినూత్న ఆవిష్కరణలు వస్తాయి. డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారే అవకాశం ఉంది. క్లైమేట్ మోడలింగ్ లాంటి అంశాలను చేపట్టవచ్చని" ముఖ్యమంత్రి వెల్లడించారు.

**తొలి క్వాంటం టెస్ట్ ఫెసిలిటీ కలిగిన రాష్ట్రంగా ఏపీ**

అమరావతి క్వాంటం వ్యాలీలో భాగంగా నిర్మితమైన తొలి క్వాంటం టెస్ట్ బెడ్స్ తో ఆంధ్రప్రదేశ్ ఈ టెస్ట్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా మారింది. ఈ రెండు క్వాంటం టెస్ట్ ఫెసిలిటీల ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి సర్టిఫై చేసేందుకు అవకాశం ఏర్పడినట్లైంది. తద్వారా క్వాంటం కంప్యూటర్ హార్డ్ వేర్ ను పరీక్షించి సర్టిఫై చేసే సామర్థ్యాన్ని అమరావతి క్వాంటం వ్యాలీ అందిపుచ్చుకుంది. మైనస్ 273 డిగ్రీల ఉష్ణోగ్రత మధ్య క్వాంటం హార్డ్ వేర్, సెమీ కండక్టర్లను పరీక్షించేలా ఈ రిఫరెన్స్ ఫెసిలిటీలను ఏర్పాటు చేశారు. క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు, ఉపకరణాలు తయారు చేసే వివిధ సంస్థలు, పరిశోధకులు, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ఎస్ఆర్ఎం వర్సిటీలోని 1 ఎస్ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటి ఓపెన్ యాక్సెస్ గా మార్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర శాస్త్రసాంకేతిక శాఖ కార్యదర్శి అభయ్ కరాండికర్, వర్చువల్ గా ప్రధాని సాంకేతిక సలహదారు అజయ్ సూద్, డీఆర్డీఓ డీజీ ఆర్వీ ప్రసాద్,క్యూబిట్ ఫోర్స్ ఫౌండర్ వెంకట సుబ్రమణియన్, ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రెసిడెంట్ సత్యనారాయణ్, వీసీ ప్రొఫెసర్ సతీష్ కుమార్, ఐఐటీ చెన్నై, తిరుపతి ప్రొఫెసర్లు కామకోటి, సత్యనారాయణ ఏపీ స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.

---

# డీలిమిటేషన్‌పై కేంద్రానికి స్టాలిన్ 'ఫైనల్ వార్నింగ్'

డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే తమిళనాడు చూస్తూ ఊరుకోదని, ఇది బెదిరింపు కాదని, కేంద్రానికి తన 'ఫైనల్ వార్నింగ్' అని స్టాలిన్ హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం వీధుల్లోకి వచ్చి పోరాడుతుందని, ఈ పోరాటంలో ప్రజలే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అశాస్త్రీయంగా ఉందని, దీనిని తాము మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే చెన్నైలో ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ పార్టీలతో సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని ప్రధాని మోదీ పార్లమెంటులో హామీ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినా, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. ఈ విషయంపై చర్చించేందుకు అపాయింట్‌మెంట్ కోరినా కేంద్రం పట్టించుకోలేదని ఆరోపించారు.

# ఇకపై పోలీసులకు కూడా ప్రత్యేక సెలవులు ..!

ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా .... మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

---

# దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

▸ రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం ▸ రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం ▸ అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు ▸ విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క

**ఖమ్మం**,దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

---



### ఢిల్లీ - డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను

# ప్రారంభించిన మోడీ

ఈ కారిడార్ ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల గుండా వెళుతుంది. దీనివల్ల ఢిల్లీ- డెహ్రాడూన్ మధ్య ప్రయాణ సమయం కేవలం రెండున్నర గంటలే పడుతుంది. దీన్ని నిర్మించకముందు ప్రయాణ సమయం ఆరు గంటలకుపైగా పట్టేది. దీనివల్ల ప్రయాణ సమయం సగానికి తగ్గడం గమనార్హం.

### బీహార్ సిఎం పదవికి నితీష్

# కుమార్ రాజీనామా



సమర్పించడానికి ముందు రాజ్యాంగ పరంగా తప్పనిసరి అయిన కేబినెట్ రద్దు నిర్ణయాన్ని గురించి సహ చరులకు తెలియజేశారని ఆయన తెలిపారు. 243మంది సభ్యులున్న అసెంబ్లీలో 89మంది ఎమ్మెల్యేలతో ఏకైక అతిపెద్ద పార్టీగా ఉన్న బిజెపి నేడు శాసనసభ పక్ష నేతను ఎన్నుకోనుంది.

# సింగ్ నగర్‌లో రేషన్ బియ్యం దందా.. పేదల బియ్యం పక్కదారి!

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
నగరంలోని అజిత్ సింగ్‌నగర్ ప్రాంతం అక్రమ రేషన్ బియ్యం రవాణాకు ప్రధాన కేంద్రంగా మారుతోంది. రేషన్ కార్డుదారుల వద్ద నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని సేకరించి, వాటిని పాలిష్ పట్టించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న ముఠాల ఆగడాలు మితిమీరుతున్నాయి.
మాఫియా నెట్‌వర్క్:
విజయవాడ నగరంలో 'కోటి' అనే వ్యక్తి రేషన్ డాన్‌గా ఎదిగినట్లు ఇటీవలి నివేదికలు పేర్కొంటున్నాయి. వీరితో పాటు నరేంద్ర, రామచంద్రరావు, బాబూజీ వంటి పాత నేరస్తుల పేర్లు కూడా వినపడుతున్నాయి.
పద్ధతి: సింగ్‌నగర్ వంటి జనసాంద్రత గల ప్రాంతాల్లో దళారులు నేరుగా ఇళ్ల వద్దకు వచ్చి ₹10 నుండి ₹15 రూపాయలకు కిలో బియ్యాన్ని సేకరిస్తున్నారు. ఇలా సేకరించిన బియ్యాన్ని అర్ధరాత్రి వేళల్లో ఆటోలు మరియు టాటా మ్యాజి క్ వాహనాల ద్వారా గోదాములకు తరలిస్తున్నారు.అధికారుల చర్యలు: ఇటీవల ఎన్టీఆర్ జిల్లాలో 41 కేసులు ఉన్న రేషన్ కింగ్‌పిన్ కాజ సత్యనారాయణ (జయంతి సత్యం) పై పోలీసులు పీడీ (PD) యాక్ట్ నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఇది నగరంలోని ఇతర రేషన్ డాన్లలో వణుకు పుట్టిస్తోంది.వార్తా కథనం కోసం నమూనా సింగ్‌నగర్‌లో ఆగని రేషన్ మాఫియా.. అడ్డుకట్ట వేయడంలో అధికారులు విఫలం?విజయవాడ (సింగ్‌నగర్): పేదల ఆకలి తీర్చాల్సిన రేషన్ బియ్యం మాఫియా పాలవుతోంది. అజిత్ సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో కొందరు డాన్లు సిండికేట్‌గా ఏర్పడి దందా సాగిస్తున్నారు.



స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో ఆటోల ద్వారా నిత్యం టన్నుల కొద్దీ బియ్యం గుట్టుచ ప్పుడు కాకుండా తరలిపోతున్నాయి. తాజాగా పోలీసులు కొందరు డాన్లపై నిఘా పెట్టినప్పటికీ, క్షేత్రస్థాయిలో దళారుల ఆగడాలు మాత్రం తగ్గడం లేదు. విజిలెన్స్ అధికారులు స్పందించి లోతైన విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

# రవాణా శాఖ సాంకేతిక అధికారుల సంఘం అధ్యక్షుడిగా ప్రవీణ్ ఎన్నిక



మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ టెక్నికల్ అధికారుల సంఘం నూతన అధ్యక్షుడిగా విజయవాడకు చెందిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (MVI) ప్రవీణ్ ఘనవిజయం సాధించారు. విజయవాడలోని ఎన్జీఓ హోమ్‌లో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఈ ఎన్నికలు నిర్వహించారు.పోటీ హోరాహోరీ..అధ్యక్ష పదవి కోసం ప్రవీణ్‌తో పాటు ఒంగోలుకు చెందిన ఎంవీఐ జగదీష్ తలపడ్డారు.
మొత్తం పోలైన ఓట్లలో ప్రవీణ్‌కు 109 ఓట్లు లభించగా, ప్రత్యర్థి జగదీష్ కు 74 ఓట్లు వచ్చాయి. దీంతో మెజారిటీ ఓట్ల తేడాతో ప్రవీణ్ అధ్యక్ష పీఠాన్ని దక్కించుకున్నారు. వాస్తవానికి ఈ పదవిని కూడా ఏకగ్రీవం చేయాలని భావించినప్పటికీ, జగదీష్ పోటీకి పట్టుబట్టడంతో పోలింగ్ నిర్వహించాల్సి వచ్చింది.
ఏకగ్రీవమైన ఇతర కార్యవర్గం:అధ్యక్ష పదవికి మినహా మిగిలిన ప్రధాన పదవులన్నీ ఏకగ్రీవమయ్యాయి. కొత్త కార్యవర్గ సభ్యులుగా వీరు ఎన్నికయ్యారు.
ప్రధాన కార్యదర్శి: సిద్ధిక్ (మచిలీపట్నం ఎంవీఐ)కోశాధికారి: సృజన (విశాఖపట్నం ఏఎంవీఐ)వీరితో పాటు నాలుగు జోన్లకు సంబంధించిన ఉపాధ్యక్షులు, అసోసియేటివ్ అధ్యక్షులు మరియు జిల్లా స్థాయి అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
రవాణా శాఖ అధికారుల సంక్షేమం కోసం, శాఖా పరమైన సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యవర్గం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని ఎన్నికైన సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా అడుగులు వేయాలి :మంత్రి కొల్లు రవీంద్ర

**ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**
**మచిలీపట్నంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి, కలెక్టర్**
**త్వరలోనే అంబేద్కర్ భవన్' నిర్మాణ పనులు పూర్తి**



మచిలీపట్నం, (ప్రజాభూమి):
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఏ ఒక్క సామాజిక వర్గానికో పరిమితమైన వ్యక్తి కాదని, సమాజంలోని అసమానతలను తొలగించడానికి కృషి చేసిన మహనీయుడని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద గల ఆయన విగ్రహానికి మంత్రి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన వేడుకలలో మంత్రి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: అంబేద్కర్ వారసులం: దేశంలో జన్మించిన ప్రతి ఒక్కరూ అంబేద్కర్ వారసులేనని, చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ఆయన నిరూపించారని మంత్రి కొనియాడారు.భవన నిర్మాణం: గతంలో ఆగిపోయిన మచిలీపట్నం అంబేద్కర్ భవన్ నిర్మాణాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేక నిధులతో త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రపంచ మేధావి: ప్రపంచంలోని టాప్ 100 మేధావుల జాబితాలో అంబేద్కర్ నాలుగో స్థానంలో నిలిచారని, ఆయన గొప్ప ఆర్థికవేత్తగా రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని కలెక్టర్ డీకే బాలాజీ గుర్తుచేశారు.ప్రముఖుల ప్రసంగాలు:ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ, నిర్బంధ విద్య ద్వారానే అస్పృశ్యతను నిర్మూలించవచ్చని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ ఆలపించిన గీతం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ ఆనందకుమార్, రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ డైరెక్టర్ హసీం బేగ్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణి కుమార్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని , జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుమ్మడి విద్యాసాగర్, అర్బన్ బ్యాంకు చైర్మన్ దిలీప్ కుమార్ విశ్రాంత లెక్చరర్ మేరీ కృప బాయి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదినారాయణ , ఎస్సీ నాయకులు బాలాజీ, వేముల కోటేశ్వరరావు, తదితర అధికారులు అనధికారులు వివిధ సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన.కొంపెల్లి శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ మహానగర్ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం దగ్గర డా" అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ అఖిల భారత సంయుక్త ప్రధాన కార్యదర్శి శ్రీ స్థానుమాలయన్ జీ భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, భారత రాజ్యాంగం రూపకల్పనలో ప్రముఖపాత్ర వహించి భారతీయుల హృదయాల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించటమే కాకుండా,విదేశీ మతాలు ఈ దేశ సంస్కృతికి చాలా ప్రమాదమని ఈ దేశప్రజలకు చాటి చెప్పిన మహా మనిషి అని, వారి ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రాంత కార్యదర్శి సుబ్బరాజు, ప్రాంత కోశాధికారి దుర్గాప్రసాద్ రాజు,ప్రాంత బజరంగ్ దల్ అధ్యక్షులు రాజశేఖర్ , విజయవాడ ప్రధానకార్యదర్శి పొట్టి శ్రీహరి ,సహా కార్యదర్శి కొంపెల్లి శ్రీనివాస్,గంగారామ్, దుర్గేష్, హరికిషన్, విశ్వనాథ్,సీతారామరాజు,లక్ష్మణాచార్యులు, కిషోర్,కాళీ, బజరంగ్ దల్ కార్యకర్తలు శ్రీకాంత్,దేవ,దినేష్ మరియు మహిళా మాతృశక్తి, దుర్గావాహిని కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.



# అంబేద్కర్ అందరివాడు.. సామాజిక విప్లవకారుడు: పేర్ని నాని

**కృష్ణా జిల్లా వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**
**బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి, కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు పేర్ని నాని**
**మహిళా హక్కులకు, సమానత్వానికి ఆయనే పునాది: జిల్లా పార్టీ అధ్యక్షులు**

మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి):
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కృష్ణా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు పేర్ని నాని ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు విప్లవాత్మక ప్రసంగాలు, కార్యకర్తల ఉత్సాహంతో మిన్నంటాయి. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పేర్ని నాని, బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అసమానతలపై పోరాడిన విశ్వమానవుడుఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ, అంబేద్కర్‌ను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సముచితం కాదన్నారు. ఆయన మాటల్లోని ముఖ్యాంశాలు:అందరి ఆరాధ్య దైవం: "అంబేద్కర్ అంటే కేవలం దళిత వర్గానికే ఆరాధ్యుడు కాదు. సమాజంలో అసమానతకు గురైన ప్రతి మనిషికి ఆయన ఒక ఆశాజ్యోతి. అంటరానితనం లేని, పక్షపాత రహిత సమాజమే ఆయన లక్ష్యం."మహిళా సాధికారత: "ఈ రోజు మహిళలు పురుషులతో సమానంగా హక్కులు అనుభవిస్తున్నారంటే అది నాడు అంబేద్కర్ గారు వేసిన పునాది వల్లే సాధ్యమైంది. స్త్రీ, పురుష భేదం లేని సమాజాన్ని ఆయన కలగన్నారు."రాజ్యాంగమే దిక్సూచి: "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు బాబాసాహెబ్."జగనన్న పాలనలో సామాజిక న్యాయంముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని పేర్ని నాని పేర్కొన్నారు. "అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయమే ధ్యేయంగా మా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కులమతాలకు అతీతంగా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే మనం బాబాసాహెబ్‌కు ఇచ్చే అసలైన నివాళి" అని ఆయన వ్యాఖ్యానించారు."కులమతాలకు అతీతంగా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే అంబేద్కర్ గారికి మనం ఇచ్చే అసలైన నివాళి."— పేర్ని నాని, మాజీ మంత్రిమారుమోగిన పార్టీ కార్యాలయం వైఎస్ఆర్సీపీ శ్రేణులు, అంబేద్కర్ అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఆయన ప్రసంగానికి మద్దతు తెలుపుతూ కార్యకర్తలు చేసిన "జై భీమ్.. జై హో జగన్" నినాదాలతో ప్రాంగణం మారుమోగింది. జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్సీ/ఎస్టీ సూర్యఘర్ ఉచిత సోలార్ విద్యుత్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత



ప్రజా భూమి పెడన
ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించడం ఆనందదాయకమని పేర్కొన్నారు ఎస్సీ/ఎస్టీ సోదరులకు ఉచిత సోలార్ విద్యుత్ అందించడం ద్వారా ఆర్థిక భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చాను. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నాను.

గూడూరు నీలం పేట హరిజనవాడలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన డిసి చైర్మన్ పోతన స్వామి నాయుడు. మాజీ సర్పంచ్ పోతన రామోజీ విజయ్ రాసింశెట్టి దుర్గారావు కిరణ్ కుమార్ నీలం ప్రసాద్ నీలం బాబి,బాబురావు తదితరులు పాల్గొనడం జరిగింది.
ప్రజాభూమి పెడన



బంటుమిల్లి మండలం బంటుమిల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు ఏర్పాటు చేసిన అగ్నిమాపక వారోత్సవాలలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్.
ప్రజాభూమి పెడన



## పెడన తోటమూల సెంటర్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాభూమి, పెడన



పెడన పట్టణంలోని తోటమూల సెంటర్లో ఉన్న డాక్టర్ భీమ్ రామ్ రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం, అధ్యక్షులు గూడవల్లి కృష్ణార్జున రావు . వారితో పాటుగా కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం అధ్యక్షులు వీరంకి శ్రీనివాసరావు కృష్ణా జిల్లా కార్యదర్శి బెల్లంకొండ లక్ష్మణ రావు , టౌన్ ప్రెసిడెంట్ ఇనుమర్తి శ్రీనివాసరావు , టౌన్ గౌరవ అధ్యక్షులు బళ్ళ సాంబశివరావు , పిచ్చుక ప్రసాద్ రావు , తదితరులు అందరు కూడా బి. ర్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడవల్లి కృష్ణార్జున రావు , బి ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని, భారత రాజ్యాంగరచనలో తన యొక్క ప్రాధాన్యతను బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని వర్ణించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం, నాయకులు అందరూ కూడా పాల్గొనడం జరిగింది.

## పెడన మండలం కాకర్లమూడి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాభూమి పెడన



పెడన మండలం కాకర్లమూడి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ పరస కామేశ్వరరావు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అతను సేవలు పేద ప్రజలకు ఎంతో చెప్పుకోదగినవి అని కామేశ్వరావు అన్నారు అనంతరం అంబేద్కర్ ఫోటోకి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాకర్లమూడి సచివాలయం సిబ్బంది అలాగే గ్రామ పెద్దలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పెడన పురపాలక సంఘ కార్యాలయంలో

ప్రజాభూమి పెడన



భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెడన పురపాలక సంఘ కార్యాలయంలో ప్రత్యేక అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి మచిలీపట్నం కె. సాంబ శివరావు వారు మరియు పెడన పురపాలక సంఘ కమిషనర్, డి కొండయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు కేడిఎస్ సుందరం, మేనేజర్ కె. రామాంజనేయులు, అసిస్టెంట్ ఇంజనీర్ మరియు పెడన పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో కె వి ఎస్ బీమా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:-



నేడు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బడుగు బలహీన వర్గాల, ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, వారి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన కెవిఎస్ బీమా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఓర్సు భీమరాజు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులు, కూటమి ప్రభుత్వంసీనియర్ నాయకులు పాల్గొన్నారు భీమరాజు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, సోదరభావం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాల సాధనలో భాగస్వా ముల్తై, నవ భారత నిర్మాణా నికి పునరంకితం అవుదాం.అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని పేర్కొన్నారు.



దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూ పొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గోవు అక్రమ రవాణా అడ్డుకున్న జన్ను వెంకట గణేష్

ప్రజాభూమి పెడన



గోవుల అక్రమ రవాణా అడ్డుకున్న గో ప్రేమికుడు జన్ను వెంకట గణేష్ FIR నమోదు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకుని నందులను గోశాలకు తరలించిన పోలీసులు* కృష్ణాజిల్లా మచిలీపట్నం లో బడా దోస్త్ నెంబర్ A P 39 WD 3506 వాహనంలో 10 నందులను 3 ఆవు దూడలను అత్యంత కిరాతముగా కాళ్ళను మెడను ఒకే తాడుతో కట్టి ఆహారం నీళ్లు లేకుండా గాలి ఆడకుండా కుక్కి తుని నుండి గుంటూరు అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాన్ని పెడన రోడ్డులో హర్ష కాలేజీ దగ్గర వాహనాన్ని పట్టుకుని పోలీసులకి అప్పు చెప్పిన గో ప్రేమికుడు జన్ను వెంకట గణేష్ వారి సభ్యులు. తాలూకా పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నందులను, ఆవు దూడలను గోశాలకు తరలించిన పోలీసులు ఈ సందర్భంగా గోవుల అక్రమ రవాణా ను పూర్తిగా అరికట్టేలా సహకరించాలని ప్రతి హిందువును మరియు హిందూ సంఘాలను కోరిన జన్ను వెంకట గణేష్.



## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం,( ప్రజాభూమి ప్రతినిధి)
అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. మచిలీపట్నంలోని రేవతి సెంటర్‌లో ఉన్న అగ్నిమాపక కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న 'అగ్నిమాపక వారోత్స వాల' గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఆపద సమయాల్లో ప్రజ ల ప్రాణాలను, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమని కొని యా డారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్యపర చా లని అధికారులను ఆదేశించారు.అనంతరం అగ్నిమాపక కేంద్రంలో అందుబాటులో ఉన్న అ త్యాధునిక రక్షణ పరికరాలను ఆయన పరిశీలించి, వాటి పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామంలో ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డా. బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు హాజరై మాట్లాడుతూ, అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాలు నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. వివక్షతను ఎదుర్కొని ఉన్నత విద్య సాధించి, సమాన హక్కుల కోసం పోరాడిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో మండల చైర్మన్ పాలగాని పాపారావు, బోడ్డు పుల్లయ్య, యశ్వంత్ కుమార్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు



నూజివీడు పట్టణం శ్రీనివాస సెంటర్‌లోని ఉర్దూ పాఠశాల ప్రాంగణంలో డా. బి.ఆర్. అంబే ద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి వర్చువల్‌గా మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగ నిర్మాత మాత్ర మే కాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, విద్యా వికాసం మరియు సమాన హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన అందించిన రాజ్యాంగం, రిజర్వేషన్ల వల్లే దేశంలో సమానత్వం సాధ్యమైందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిజమైన నివాళి అదే అని అన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ జగన్ మోహన్ రావు, డాక్టర్ నరేంద్ర కృష్ణ, డాక్టర్ మంజులా దేవి ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో ఆయా ప్రాథమిక వైద్యశా లల సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ర్యాలి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ర్యాలి గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎస్సీ యువత, సొసైటీ పెద్దలు, సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జైపాల్ రెడ్డి, పాలింగి రవిచంద్ర, కప్పల శ్రీధర్, గూడపాటి శ్రీనివాసరావు, కతారి నాగేశ్వరరావు పాల్గొన్నారు. సభలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన చూపిన మార్గం సమాజానికి వెలుగునిచ్చేదని తెలిపారు. అంబేద్కర్ విద్యా ప్రస్థానం, కష్టసాధ్యమైన పరిస్థితుల్లో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించిన తీరు యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా స్త్రీల సాధికారత కోసం ఆయన చేసిన కృషి, సమాజంలో సమాన హక్కుల కోసం సాగించిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో కుల వివక్ష నిర్మూలన కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరూ సమానత్వ భావనతో జీవించాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, విద్య, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఇంటికి చేర్చాలని, ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొని అంబేద్కర్ జయంతిని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

### ఆ మహనీయుని ఆశయ సాధనకై మనం అందరం పనిచేయాలి - చిర్ల.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి, అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు కలిసి రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోనసీమ ముఖద్వారం వద్ద ఆయన జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇందిరాకాలనీ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అక్కడి నుంచి కొత్తపేట రెడ్డప్ప వారి పేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు , ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

## వంగాయగూడెం సర్కిల్ వద్ద ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

నగరంలోని వంగాయగూడెం 18వ డివిజన్ అంబేద్కర్ సర్కిల్ వద్ద 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హాజరై అంబేద్కర్ విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైద్య శిబిరాలను ప్రారంభించి, స్థానికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు దళిత సోదరులు, నాయకుల మధ్య ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ ప్రతిపాదించిన రాజ్యాంగ విలువలు ప్రజల్లోకి మరింతగా వ్యాప్తి చెందుతున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, వాక్ స్వాతంత్ర్యం మరియు ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉన్న ముఖ్యమైన హక్కులని గుర్తుచేశారు.గత ప్రభుత్వంలో అంబేద్కర్ విద్యా విధానాన్ని రద్దు చేసినప్పటికీ, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే అంబేద్కర్ పేరును పునరుద్ధరించే నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. రాజ్యాంగ విలువలను దెబ్బతీసే అణచివేత ధోరణులను ఏ పార్టీ చేసినా సహించబోమని స్పష్టం చేశారు. అలాగే, ఈ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి గురువారం క్యాంప్ కార్యాలయంలో ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో సమాజంలో సమానత్వం నెలకొనాలని, యువత ఆయన ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ ఇంచార్జ్ గరికముక్కు ఆంజనేయులు, గరికముక్కు వీరాంజనేయులు, గోపాల్, ముఖేష్, రాజశేఖర్, మెండా విజయ్, పల్లి విజయ్, రాధమ్మతో పాటు వంగాయగూడెం అంబేద్కర్ యువజన సంఘం కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.. ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలు, సమానత్వం, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగ పరిరక్షణలో వారి కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.ఏ. అధికారులు, సిబ్బంది పాల్గొని అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు.

## ఆర్టీసీ డిపో గ్యారేజ్ ప్రాంగణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతినీ పురస్కరించుకుని ఏలూరు కొత్త బస్టాండ్ వద్ద గల ఆర్టీసీ డిపో గ్యారేజీ ప్రాంగణం నందు ఏపీపిటిడి ఆర్టీసీ బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ మరియు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీస్ ఇతర సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన జాతీయ నాయకుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆవిష్కరించారు.అనంతరం మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి జై భీమ్ నినాదాలు పలుకుతూ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి ఆర్టిసి ప్రజా రవాణా అధికారి షబ్నం, బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు అందించి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనే లక్ష్యం

- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు పట్టణంలోని చర్చిపేటలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొని ఘన నివాళులర్పించిన మంత్రి కందుల దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన సమసమాజ స్థాపనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిడదవోలు పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సంత మార్కెట్ లోని చర్చిపేటలో ఉన్న బాబాసాహెబ్ విగ్రహానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మంత్రి దుర్గేష్ ప్రజానీకంతో కలిసి'జోహార్ అంబేద్కర్', 'జై భీమ్' నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగ్గ అద్భుత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.అణగారిన, వెనుకబడిన వర్గాలకు సమున్నత స్థానాన్ని కల్పించి, మానవ హక్కుల పరిరక్షణకు అంబేద్కర్ గట్టి పునాది వేశారన్నారు. . బాబాసాహెబ్ ఆశయాలను కొనసాగిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడుద్దామని పిలుపునిచ్చారు. దళిత హక్కుల పరిరక్షణకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు జువ్వల రాంబాబు, జాన్ బాబు, ప్రభుత్వ ఆసుపత్రి సలహా కమిటీ సభ్యులు సాగర్, సూర్యలతో పాటు స్థానిక నాయకులు, చర్చిపేట నివాసులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు అనుసరణీయం

- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- రావులపాలెంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.
- దళిత, బలహీన వర్గాల సాధికారతకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత బండారు సత్యానందరావు పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ మహా మేధావి, దార్శనికుడు, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన జాతిరత్నమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు సమాజంలో సమానత్వం, న్యాయం, స్వాభిమానాన్ని పెంపొందించడమే లక్ష్యమని పేర్కొంటూ, ఆ మార్గంలోనే తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు అంబేద్కర్‌ను తన ఆదర్శంగా భావించారని, "సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు" అనే ఆయన భావజాలం అంబేద్కర్ స్ఫూర్తి నుంచే పుట్టిందని తెలిపారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్న సమయంలోనే అంబేద్కర్‌కు భారత రత్న ప్రకటించబడిందని, పార్లమెంట్‌లో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించడం ద్వారా గౌరవం చాటారని గుర్తుచేశారు. టీడీపీ ఆవిర్భావం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. కె.ఆర్. నారాయణన్ రాష్ట్రపతిగా, జీఎంసీ బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభాభారతిని శాసనసభ స్పీకర్‌గా నియమించిన ఘనత టీడీపీదేనని పేర్కొన్నారు. అలాగే నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం దళితుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుందని, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధానికి మొబైల్ కోర్టులు, స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. దళిత సంక్షేమం కోసం సబ్‌ప్లాన్ నిధుల వినియోగం, ఉచిత విద్యుత్, హాస్టళ్లు, మౌలిక వసతుల కల్పన వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అంబేద్కర్ సేవలను చిరస్మరణీయంగా నిలిపేందుకు అమరావతిలో 125 అడుగుల విగ్రహ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజంలో నిజమైన సమానత్వం సాధ్యమని, అదే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందని బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధునిక భారత సమాజ నిర్మాణానికి అంబేద్కర్ పునాదులు



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వంతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, స్వాతంత్రోద్యమ వీరుడిగా ఆధునిక భారత సమాజ నిర్మాణానికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పునాదులు వేశారని, వైస్సార్సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు అన్నారు. మంగళవారం వైస్సార్సీపీ మండల కమిటి ఆధ్వర్యంలో రేఖపల్లి గ్రామంలొ గల అంబేద్కర్ విగ్రహం వద్ద స్వర్గీయ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ నాయకులు, పెద్దలు వైస్సార్సీపీ మండల కమిటీ అందరు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఆర్ టి ఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణలు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని, అయన ఒక కులానికో మతానికో ఒక ప్రాంతానికో చెందిన వారు కాదని అంబేద్కర్ అందరివాడని మనందరికీ దిక్సూచి అని ఈ రోజు ఆయన జయంతిని జరుపుకోవడమే కాకుండా ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేస్తూ ఆయన నడిచిన బాటలో మనమంతా నడవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలొ జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, చిన మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, నియోజకవర్గం గ్రీవెన్స్ అధ్యక్షులు ముత్యాల మురళి, వైస్ మండల ప్రెసిడెంట్ బంధం రాజు, ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు మాచర్ల రిషి, రైతు సంఘం మండల అధ్యక్షులు గూటలా ముత్యాలరావు, ఎస్ సి సెల్ నాయకులు చీమల కాంతారావు, మండల కమిటి నాయకులు మోడెమ్ నరేష్, రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము, సోడి చిరంజీవి, మాచర్ల వెంగలరావు, చీమల వెంకటేశ్వర్లు, రేఖపల్లి అంబేద్కర్ కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాలు, జెండాలతో అలంకరించి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదిగా నిలిచిందని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో ప్రతిఫలించాలన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పాలోజి దుర్గ ప్రసాద్, నారగాని నరేంద్ర, చామన శేఖర్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు దారా మనోజ్ కుమార్,బొంతు వెంకటేశ్వరరావు, బొంతు రామకృష్ణ, యూత్ సభ్యులు చాబత్తుల అరుణ్ కుమార్, మర్రి రాజేష్,గెడ్డం జనార్దన్,నరసింహ, మాధవ,తలారి సతీష్,సిరిశెట్టి వెంకటేశ్వరరావు,తదితర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం ఉదాహరణగా తీసుకోవాలి

## ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్. ఎం. జె. అభిషేక్ గౌడ్.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన దార్శనికుడు డా. బి.ఆర్ అంబేద్కర్ అని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జేసీ అభిషేక్ గౌడ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో జీవిస్తున్నారంటే అంబేద్కర్ రాజ్యాంగంలో మనందరికీ కల్పించిన హక్కులేనని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్య ద్వారా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని అంబేద్కర్ జీవితం ఒక ఉదాహరణన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా రాజ్యాంగాన్ని రచించే అవకాశాన్ని విద్యద్వారా ఆయన దక్కించుకున్నారన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి అని కొనియాడారు. అంబేద్కర్ సమాజంలో ఏ కులానికో, మతానికో చెందినవారు కాదని, అంబేద్కర్ అందరివాడని, ప్రతీ ఒక్కరి స్వేచ్ఛగా జీవించాలన్నది ఆయన అభిమతమన్నారు. మహిళలకు రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు కల్పించేందుకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, ఆర్డీఓ కిషోర్, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విశ్వమోహన్ రెడ్డి, సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్, ఎస్సి కార్పొరేషన్ ఈడి ముక్కంటి, ఎస్డిసి భాస్కర్, షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు, దేవరకొండ వెంకటేశ్వర్లు, మెండెం సంతోష్, మేతర అజేయ్, పల్లెల చంటి, బయ్యారపు రాజేశ్వరరావు, నేతల రమేష్, పొలిమేర హరికృష్ణ, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సి కార్పొరేషన్, డిఆర్డిఏ ద్వారా మహిళలకు 13. 64 కోట్ల రూపాయల రుణాలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జేసీ అభిషేక్ గౌడ లు అందించారు.

### ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన

# భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి డా.బి.ఆర్. అంబేద్కర్

- సమాజంలో కుల వివక్షను పారద్రోలేందుకు కృషిచేశారు...అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయం.
- డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశానికి దిక్సూచి వంటి భారత రాజ్యాంగాన్ని రచించిన డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక కలెక్టరేట్లో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కుల వివక్షలపై రాజీలేని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి భారతరత్న డా. అంబేద్కర్ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలన్నారు. పేదరిక నిర్మూలన, సామజికాభివృద్ధి విద్య ద్వారానే సాధ్యమని నమ్మిన వ్యక్తి డా. బి.ఆర్ అంబేద్కర్ అని, విద్య విలువను ప్రతీ ఒక్కరికీ తెలియజేసి, విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. న్యాయ కోవిదుడుగా, రాజకీయవేత్తగా, సామాజికవేత్తగా, సంఘ సంస్కర్తగా ఆయన చేసిన సేవలు అమోఘమన్నారు. అత్యంత సామాన్య కుటుంబంలో పుట్టి, అనేక అవమానాలు, వివక్షను ఎదుర్కొంటూ అత్యున్నత స్థాయికి చేరిన బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం తరతరాలకూ స్ఫూర్తిదాయకమన్నారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడని, సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలు రూపొందించడంతో పాటు సర్వమానవ సమానత్వానికి కృషిచేసిన కారణజన్ముడు అంబేద్కర్ అని చెప్పారు. ఆయన ఆశయాల సాధనకు మనమందరం కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళని కలెక్టర్ వెట్రి సెల్వి చెప్పారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విశ్వమోహన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# గొల్లపాలెంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

- వాడవాడలా అంబేద్కర్‌కు ఘన నివాళులు.
- స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కాజులూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిధిలో గల గొల్లపాలెం ధనలక్ష్మిపేటలో కాజులూరు మండల వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయాలు, సమానత్వ సిద్దాంతాలు ప్రధానంగా ప్రతిధ్వనించాయి. జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు వీరవల్లి గణపతి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేసన గంగరాజు, అనుసూరి శ్రీను, పోతుల కిషోర్, దడాల ఏడుకొండలు, రెహమాన్, అత్తిలి వెంకటరమణ, కన్నా,దేవు మహేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల అసోసియేషన్ ద్వారా సమకూర్చిన స్వీట్లు, చాక్లెట్లు ను టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు బొమ్మిడి సోమాలమ్మ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి దడాల ఏడుకొండలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు దేశానికి దిశానిర్దేశం చేశాయని, సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధనలో ఆయన పాత్ర అపారమని పేర్కొన్నారు. న్యాయశాఖ మంత్రిగా, కార్మికశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలను గుర్తుచేసి, వయోజనులకు ఓటు హక్కు, మహిళలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప తత్వవేత్తగా ఈసంధర్భంగా కొనియాడారు.



అలాగే మండ లంలో శలపాక, గొల్లపాలెం, ఆర్యవటం, బం ధనపూడి, చేదువాడ, దుగ్గదుర్రు, జగన్నాధ గిరి, కుయ్యేరు, కాజులూరు, ఉప్పుమిల్లి ,మం జేరు , అంద్రంగి,తదితర గ్రామాల్లో కూడా అంబేద్కర్ జయంతి వేడుకలు ఆయా చోట్ల ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలలో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాల్లో మండల తహాశీల్దార్ జి.ఆర్.ఠాగూర్, ఆర్ఐ వేగేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్ఐ మోహన్ కుమార్, ఎంపీపీ మాత భారతి మురళీ, ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగేశ్వరి నాగార్జున,పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అంబేద్కర్ వాదులు, యువకులు , గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈసందర్భంగా ఆయా చోట్ల పాల్గొన్న వక్తలు పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ ఆసియ సాధనాలను ముందుకు తీసుకుని వెళ్లాలి

-ఎస్సై శ్రీవల్లి పద్మ

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట



కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామం కొత్త మాలపల్లి ఎస్సీ కాలనీ వేంపాడు రోడ్డు లో అంబేద్కర్ 135వ జయంతి ముఖ్యఅతిథిగా తడికలపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్ వల్లి పద్మని తడికలపూడి కొత్త మాలపల్లి ఎస్సీ కాలనీ యూత్ గ్రామస్తులు గ్రామ పెద్దలు మహిళలు గ్రామస్తుల అభిమానం మేరకు ఈ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి తడికలపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వల్లి పద్మ వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గ్రామంలో అందరికీ జై భీమ్ అందజేశారు. అంబేద్కర్ ఆశయ సాధనాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని ఆమె కోరారు. గ్రామంలో ఒక పండగ వాతావరణం ఏర్పడిందని అందరూ కూడా డాక్టర్ బి.ఆ ర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఇప్పుడు కూడా అమల్లో ఉందని గ్రామస్తులు అందరూ కూడా ఎలాంటి విభేదాలు లేకుండా కలిసిమెలిసి ఐకమత్యంతో ఉండాలని మంచి ప్రవర్తన మంచి నడవడికతో చెడు అలవాటులకు బానిసలు కాకుండా మంచి సప్రవర్తన కలిగి ఉండాలని అంబే ద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు కూడా అనుసరించి మంచి మంచి విద్యావంతులుగా మంచి వ్యక్తులుగా సమాజంలో మంచి చేసేవారిగా యూత్ ఉండాలని ఆమె ఎస్సీ కాలనీ యూత్ కు తెలియజేశారు. గ్రామంలోని మహిళలందరూ కూడా ఎస్ ఐ వల్లి పద్మకు అంబేద్కర్ జయం తి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు గ్రామ నాయకులు అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు చిన్నపిల్లలు మహిళలతో సహా అందరూ పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి ఆర్ అంబేద్కర్

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



భరతమాత ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత మన పాలీట దైవం స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, బాలల హక్కుల కమిషన్ సభ్యుడు, ఏ ఎస్ డి ఎస్ సంస్థ అధినేత వి గాంధీబాబు అన్నారు. మంగళవారం వడ్డీగూడెం పంచాయితీ పరిధి లోని బీసీ కాలనీ గ్రామంలోనీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) సభ్యుల ఆధ్వర్యంలో కూటమి నాయకుల సమక్షంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేదు కలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పలువురు నాయ కులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం వల్లే నేడు మనం బడుగు బలహీన వర్గాలు మైనార్టీలు అందరూ అనుభవిస్తున్నామని, ద్రౌపతి ముర్మురు భారత రాష్ట్రపతి అయ్యారంటే అది అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం వల్లే సాధ్యమైందని, బాబాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత రాజ్యాంగ నిర్మాత భరతమాత ముద్దుబిడ్డ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశయాలు సాధించాలి అంటే ప్రతి ఒక్కరు చదువుపై దృష్టి సారిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాదిక్, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, టిడిపి మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, బీజేపీ మండల అధ్యక్షుడు ముత్యాల రాంబాబు, బీరపు ప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు, ముత్యాల చంద్రశేఖర్, బొర్రా ఆది, కోట్లబాలయ్య, మామిడి రాజు, కోరిమిల్లి సాయి, రిటైర్డ్ టీచర్ మల్లికార్జున రావు, సర్ఫరాజ్, ఎమ్మార్పీఎస్ ఏ ఎస్ ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వెంకన్నబాబు, ఏ ఎస్ ఆర్ జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ములకనపల్లి సరోజిని, బింగి విష్ణుమూర్తి, గడ్డం సుధాకర్, మోదుగు నాగేశ్వరరావు, గడ్డం కృపారావు, గడ్డం ప్రవీణ్, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచన విధానాలే ఈ దేశానికి శరణ్యం

-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలే ఈ దేశానికి శరణ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రూరల్ మండలంలో ద్రాక్షారామం, వెంకటాయపాలెం, పెయ్యిలవారి పాలెంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు.అంబేద్కర్ అందరివాడని,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, ఏ ఒక్క జాతికో చెందిన వాడు కాదని అందరివాడుగా అభి వర్ణించారు. అంబేద్కర్ చూపించిన మార్గంలో మనమంతా నడవాలని హితవు పలికారు.విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమన్న అంబేద్కర్ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.సమ సమాజం కోసం, సమానత్వం కోసం, అంట రానితనం నిర్మూలించడం కోసం, విద్య కోసం, కార్మికుల హక్కుల కోసం పురుషులతో సమానంగా మహిళలు, కార్మికులకు హక్కులు కల్పించడం కోసం, అందరికీ ఓటు హక్కు కల్పించడం కోసం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలవారు స్వేచ్ఛగా సమానత్వం అనుభవిస్తున్నారంటే అంబేద్కర్ దయ వల్లనేనని మంత్రి సుభాష్ గుర్తు చేశారు. అనంతరం కేకు కోసి, స్వీట్లు పంచారు. పెయ్యల వారి పాలెంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహ షెడ్డును మంత్రి సుభాష్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా 44వ డివిజన్‌లో వృద్ధులకు చీరల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా 44వ డివిజన్ గన్ బజార్లో కార్పొరేటర్ పొలిమేర దాసు ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు హాజరై, ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి, అనంతరం చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా

# దళితుల స్మశానానికి రక్షణ కల్పించాలి

- అంటరానితనం పై చర్యలు తీసుకోవాలి!
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రవి!

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం రాసన్నగూడెం దళిత స్మశాన ఆక్రమణ వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని పటానికి నివాళి అర్పించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా స్మశానాన్ని స్వాధీనం చేసుకునే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏ రవి ఉద్దేశించి మాట్లాడుతూ దళితులకు చెందిన స్మశాన భూమి గ్రామంలో ఉన్న అగ్రకుల తందారులు ఆక్రమించి స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని దానికే తరతరాలుగా ఆధీనంలో ఉన్న స్మశానాన్ని సైతం చూపించారని నెంబర్ 35



బై 30 ఎకరాల 20 సెంట్లు భూమి ఇప్పటికే చాలా వరకు ఆక్రమణకు గురై ఉందని రోడ్డు మినహా ఏమి కనపడట్లేదని, ఉన్న కొద్ది స్థలాన్ని వారణాలు ఆక్రమించుకుంటున్నారని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మండలంలో అంటరానితనాన్ని కనబడుతున్నారని రామాలయంలో కొబ్బరికాయ కొట్టించే పరిస్థితి నేటికీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన దేవుని ఊరేగింపులు సందర్భంలో దళిత పేటలోకి దేవుని ఊరేగింపు రానివ్వడం లేదని అన్నారు. అధికారులు తక్షణమే దళితులకు చెందిన స్మశాన భూమిని సర్వే చేసి అభివృద్ధి చేసి అప్పగించాలని డిమాండ్ చేశారు.నెలకు ఒకసారి గ్రామాలలో పోలీస్ తాసిల్దార్ దళిత గ్రామాల్లో పర్యటించి అంటరానితనంపై చర్యలు తీసుకోవాలని అవగాహన ఏర్పాటు చేయాల్సిన అధికారులు విజిలెన్స్ కమిటీ గ్రామాల్లో పర్యటించి సమావేశాలు వేయటం లేదని పైన ప్రతి గ్రామంలోని పోలీసు రెవెన్యూ వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిరి బత్తుల సీతారామయ్య, మండల కమిటీ సభ్యులు బొమ్మల కొండలరావు, కారం బోడెమ్మ, జిల్లా కమిటీ సభ్యులు గూడెల్లి వెంకట్రావు, జక్కుల శేఖరు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల విజేతలకు అభినందన

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



భారతరత్న డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా రాజమండ్రిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల విజేతలకు అభినందన సభ నిర్వహించారు. స్థానిక విద్యా రోహిణి హై స్కూల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం కబడ్డీ పోటీల విజేతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో ఈనెల 12వ తేదీ నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మో ర్చా ఆధ్వర్యంలో నిర్వహిం చినట్లు చెప్పారు. ఈ పోటీలకు బుట్టాయిగూడెం మండలం నుండి సీనియర్స్, జూనియర్స్ జట్లు హాజరైనట్లు తెలిపారు ఈ పోటీలలో సీనియర్స్ టీం ద్వితీయ బహుమతిని, జూనియర్స్ టీం తృతీయ బహుమతిని సాధించినట్లు వివరించారు. ఈ ఘన విజయాలను సాధించిన క్రీడాకారులను అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా సన్మానించి, అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోసూరు నరేష్, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గూట్ల ధర్మరాజు, జిల్లా కార్యదర్శి పెనుమర్తి సురేష్, నందిన సతీష్, బిజెపి బుట్టాయిగూడెం మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల రామాంజనేయులు, బిజెపి యువమోర్చా మండల అధ్యక్షురాలు గూట్ల బాల సాయి ప్రసన్న, మేడ్ని కృష్ణ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుజన సేన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



నగరంలో బహుజన సేన ఆధ్వర్యంలో, మత్తే బాబి అధ్యక్షతన అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. సత్యనారాయణ, మాలమహాసేన జాతీయ అధ్యక్షుడు ఆలగ రవికుమార్ పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించిన అనంతరం మజ్జిగ, ఫలహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అతిథులు అంబేద్కర్ సేవలను కొనియాడుతూ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాలను స్మరించారు.మత్తే బాబి మాట్లాడుతూ అంబేద్కర్ అందరికి చెందిన మహానుభావుడని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు



మండలం కొవ్వలి గ్రామంలోని జెడ్పీ హైస్కూ ల్ వద్ద జరిగిన వేడుకల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథి గా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో శాసనమండలి సభ్యులు పందుల రవీంద్ర బాబు,ప్రముఖ వ్యాపారవేత్త ఉషా బాలకృష్ణ రావు, ఎమ్మార్వో బత్తిన సుమతి సహా పలువురు అతిథులు, ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు దళిత సంఘాల నాయకులు ప్రముఖులు పాల్గొని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవే నివాళులర్పించారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం 15 ఏప్రిల్ 2026


## భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి, దళిత హక్కుల పోరాట యోధుడు డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ జయంతి

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఘనంగా నివాళులుర్పించారు. అంబేద్కర్ జయంతిని 2015 నుండి భారతదేశం అంతట ప్రభుత్వ సెలవు దినముగా జరుపుకుంటున్నారు. దళిత హక్కుల పోరాట యోధుడు భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ ఏప్రిల్ 14 1891 జన్మించారు. అంబేద్కర్ అనుచరులు ఆయనను బాబాసాహెబ్ అని ముద్దుగా పిలుచుకుంటారు. ప్రస్తుత స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన చేసిన అసంఖ్యాకమైన కృషిని పురిష్కరించుకొని ప్రజలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరించుకోవడం జరుగుతా ఉన్నది. అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్ డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్ సి .,(డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించారు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారు. మొదట్లో న్యాయవాదిగా అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశారు. తర్వాత భారత దేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారత దేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారు. మహా మేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న మహాపరినిర్వాణం చెందారు. భారత రాజ్యాంగ శిల్పిగా ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా, విఖ్యాతుడైన డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ శృతికి నివాళులర్పిస్తూ ఆ మహనీయునికి "భారతరత్న" అవార్డును భారత ప్రభుత్వం ఇవ్వడం అత్యంత అభినందనీయం.

## పోలీస్ జీప్ డ్రైవర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని వన్ టౌన్ పరిధిలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. పోలీస్ జీప్‌కు ప్రైవేట్ డ్రైవర్‌గా పనిచేస్తున్న ముజీబ్ అనే వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. అర్ధరాత్రి సమయంలో ముజీబ్ ఇంట్లో ఉన్నాడని తెలుసుకున్న దుండగులు ఇంట్లోకి చొరబడి కిటికీ గాజు ముక్కలతో అతని తలతో పాటు శరీరంలోని ఇతర భాగాలపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ ఘటనతో ముజీబ్ తీవ్రంగా గాయపడ్డాడు. దాడి శబ్దాలు విన్న సమీప వాసులు వెంటనే అప్రమత్తమై బాధితుడిని రక్షించి చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతనికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహిళలకు చీరలు పంపిణీ, అన్నదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, వీరయ్య, బాలాజీలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ భవన్ లో టిడిపి సీనియర్ నాయకులు మోదా శివకుమార్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేసి అనంతరం అన్నదానం నిర్వహించారు. సీనియర్ దళిత నాయకులను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలుస్తోందంటే దానికి కారణం ఆయన మనకు ఇచ్చిన రాజ్యాంగమేనని తెలిపారు. సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్లు అనిల్ కుమార్, డిఈ రమేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు కొల్లకుంట అంజన్నప్ప, సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజ్, నెట్టప్ప, ఆర్ఎంఎస్ షఫీ, అంజనప్ప, ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ నాగేంద్రమ్మ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో మున్సిపాలిటీకి రెండు కంపాక్టర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో హిందూపురం మున్సిపాలిటీకి రెండు కంపాక్టర్లు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి చెత్త సేకరణకు ఈ కంపాక్టర్లు ఎంతో దోహదపడతాయన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా రెండు కంపాక్టర్లు రావడం జరిగిందన్నారు. ఒక్కో కంపాక్టర్ విలువ రూ. 72 లక్షలు ఉంటుందన్నారు. పది టన్నుల చెత్త సామర్థ్యం కలిగిన ఈ వాహనాలు చెత్త తరలింపుకు ఎంతో అవసరమవుతాయన్నారు. సీఎన్జీ ద్వారా వీటి నిర్వహణ వల్ల పర్యావరణం కూడా దెబ్బతినకుండా ఉంటుందని కమిషనర్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మంగళవారం సంబంధిత వాహనాలను ఆయన పరిశీలించారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా టీడీపీ నేతలు నివాళులు

### సత్యవేడు నియోజకవర్గం యస్సీ సెల్ అధ్యక్షులు వి.సాధు

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



నవ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న పూజ్యశ్రీ డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ 135 వ.జయంతి కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, ఏపీ స్టేట్ యస్సీ సెల్ జనరల్ సెక్రటరీ మరియు కాళహస్తి టెంపుల్ డైరెక్టర్ జి గోపినాథ్, వెంకట సుబ్బయ్య పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, సత్యవేడు నియోజకవర్గం యస్సీ సెల్ అధ్యక్షులు వి, సాధు శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రెసిడెంట్, రమేష్,కూలి సన్నీ, కాళహస్తి, టౌన్ ప్రెసిడెంట్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించినారు. కార్యక్రమనికి ,దళిత నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా ఎస్ టి ,బి సి,మైనార్టీల ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్, బి.ఆర్,అంబేద్కర్ గారి 135వ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగినది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ ఎంపీడీవోశివప్రసాద్ , విగ్రహ కమిటీ సంఘం అధ్యక్షులు డి,పెద్దయ్య మాట్లాడుతూ! భారత రాజ్యాంగాన్ని రచించడం ద్వారా, వారు హిందూ శూద్రులకు కుల ఆధిపత్యవాదులను అనుకరించడానికి ఉద్దేశించిన సామాజిక సంప్రదాయాలను ఉల్లంఘించడమే కాకుండా, వారి ఆలోచనలను మార్చాడు మరియు విద్యను అభ్యసించాలని మరియు వారి హక్కుల కోసం పోరాడాలని వారిని



ప్రోత్సహించాడు మరియు అందరికీ సమాన హక్కులను కల్పించాడు మరియు హిందూ బ్రాహ్మణుల గుత్తాధిపత్యాన్ని కూడా అంతం చేశాడు. క్షత్రియులు మరియు వైశ్యులు – విద్య, సైనిక, వాణిజ్యం, సామాజిక ప్రమాణాలలో – శూద్రులు లేదా అంటరానివారి కంటే తమను తాము ఉన్నతంగా భావించేవారు. అనేక పత్రికలను ప్రచురించడం మరియు దళితుల హక్కుల కోసం వాదించడం నుండి భారత రాష్ట్ర స్థాపనకు గణనీయమైన కృషి చేయడం, భారత రాజ్యాంగాన్ని రూపొందించడం, భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్.బి.ఐ) పునాదిగా పనిచేసే ఆలోచనలను అందించడంలో కీలక పాత్ర పోషించడం, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన జీవితంలో ఎక్కువ భాగాన్ని అణగారిన వర్గాల కోసం సాధికారత మరియు ఆందోళనలకు అంకితం చేశారు. ఈనాడు ఆయన 135వ జయంతి సందర్భంగా, మన ప్రేరణకు ఆజ్యం పోసేందుకు డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ రాసిన కొన్ని ఉత్తేజకరమైన భారత రాజ్యాంగ రూపశిల్పి 10 కాలాతీతమైన కోట్స్ 1) మనస్సును పెంపొందించుకోవడం మానవ ఉనికి యొక్క అంతిమ లక్ష్యం. 2) మహిళలు సాధించిన పురోగతిని బట్టి సంఘం యొక్క పురోగతిని కొలుస్తాను. 3) జీవితం దీర్ఘకాలం కంటే గొప్పగా ఉండాలి. 4) పురుషులు మర్త్యులు. అలాగే ఆలోచనలు కూడా. ఒక మొక్కకు నీరు త్రాగుట ఎంత అవసరమో, ఒక ఆలోచనకు ప్రచారం అవసరం. లేకుంటే రెండూ వాడిపోయి చనిపోతాయి. 5) స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వాన్ని బోధించే మతం నాకు ఇష్టం. 6) సామాజిక ప్రజాస్వామ్యం పునాదిగా ఉంటే తప్ప రాజకీయ ప్రజాస్వామ్యం కొనసాగదు. 7) లా అండ్ ఆర్డర్ అనేది శరీర రాజకీయాలకు ఔషధం మరియు శరీర రాజకీయాలు అనారోగ్యం పాలైనప్పుడు, ఔషధం తప్పనిసరిగా నిర్వహించబడాలి. 8) ప్రజాస్వామ్యం కేవలం ప్రభుత్వ రూపం కాదు. ఇది ప్రాథమికంగా అనుబంధిత జీవన విధానం, ఉమ్మడి కమ్యూనికేట్ అనుభవం. 9) కోల్పోయిన హక్కులు దోపిడీదారుల మనస్సాక్షికి విజ్ఞప్తి చేయడం ద్వారా తిరిగి పొందలేవు, కానీ అవిశ్రాంత పోరాటం ద్వారా. 10) ఒక నీటి బిందువు సముద్రంలో కలిసినప్పుడు తన గుర్తింపును కోల్పోయేలా కాకుండా, మనిషి తాను నివసించే సమాజంలో తన ఉనికిని కోల్పోడు. మనిషి జీవితం స్వతంత్రమైనది. అతను కేవలం సమాజ అభివృద్ధి కోసం కాదు, తన స్వీయ అభివృద్ధి కోసం జన్మించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 1956 డిసెంబరు 6 న మహాపరినిర్వాణం చెందారు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ 135 వ జయంతి ఆయన తిక్కరపటానికి పూలమాలవేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు, పెద్దన్న,రవి, దావీదు, రాజు, డ్రైవర్ ఓబులేసు, నారాయణ, దేవరాజు, భాస్కర, ఓబులపతి, రాఘవేంద్ర, రమేష్,ఆరు,తదితరులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో జిల్లాలో అన్ని పథకాలు అమలు

### -డా.బి.ఆర్. అంబేద్కర్ జీవితం అనుసరణీయం, స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయం

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము





నవ భారత నిర్మాత, భారతరత్న శ్రీ డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకల సందర్భంగా నేటి మంగళవారం ఉదయం అనంతపురము నగరంలోని జిల్లా పరిషత్ డీపీఆర్సి సమావేశ మందిరం నందు నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంత పురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్,ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప, ఎస్సీ కమిషన్ సభ్యురాలు రామాంజమ్మ, జిల్లా, డివిజన్ ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ సెల్ సభ్యులు, పలువురు ప్రజా ప్రతినిధులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, దూదేకుల సంఘం సభ్యులు ఇమామ్ హుస్సేన్, విశ్వ కర్మ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కుర్లపల్లి రంగాచారి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశర్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పలు కుల సంఘాల కార్మిక, మహిళా సంఘ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలనతో డా.బి. ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అందరికీ డా. బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ భవనం, బిసి స్టడీ సర్కిల్, ఎస్సీ/ఎస్టీ సబ్-ప్లాన్ మరియు హాస్టల్స్ గురించి నోట్ చేసుకున్నాను అని తెలుపుతూ ముఖ్యంగా అంబేద్కర్ భవనానికి సంబంధించి సంఘం నాయకులు కోరినట్లుగా, మన ఎస్డీఎఫ్ నిధుల నుండి కొంత మొత్తాన్ని కేటాయించి, ప్రాథమిక మరమ్మత్తులు ఖచ్చితంగా చేయిస్తానని తెలిపారు. అలాగే బిసి స్టడీ సర్కిల్స్ కోసం కూడా మనం చాలా కాలంగా కృషి చేస్తున్నామనీ, దీనికి సంబంధించిన అంచనాలను కూడా ప్రభుత్వానికి పంపించడం జరిగిందనీ అన్నారు. అనుమతి రాగానే దానిని పూర్తి చేసే అవకాశం ఉంటుందనీ, దీనిపై ఫాలో-అప్ చేసి, పనులు పూర్తయ్యేలా చూస్తామను అన్నారు. 135వ జయంతి సందర్భంగా భారతదేశంలో అన్ని ప్రాంతాల్లో ఈరోజు పండుగ జరుపుకుంటున్నారనీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు కార్పొరేషన్ల డైరెక్టర్లు, కుల సంఘాల, ఉద్యోగ సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, స్ఫూర్తిని, వారి సేవలను కొనియాడారు. పీఎం అజయ్ కేంద్ర ప్రభుత్వ పథకం, ట్రైకార్ కింద ఇరువురు లబ్ధిదారులకు చెక్కులు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, ఇన్చార్జి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు, డిఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ, వ్యవసాయ శాఖ జెడి రవికుమార్, డి ఐ పి ఆర్ ఓ బాలకొండయ్య, డ్వామా పిడి సలీం భాష, తదితర వివిధ శాఖ అధికారులు ప్రజా సంఘాల నాయకులు, మహిళ సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వానికి ప్రతీక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

### -ఘన నివాళులు అర్పించిన రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో ఒక అజరామరమైన మహానుభావుడని, సమానత్వానికి ఆయన ప్రతీకగా నిలుస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజకీయ పార్టీలతో పాటు ప్రజాసంఘాలు, విద్యాసంస్థలు, పలు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, వీరయ్య, రాజులతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి శ్రేణులు తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దేశాభివృద్ధి కోసం అంబేద్కర్ అందించగా సేవలను కొనియాడారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్, కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో న్యాయస్థాన సముదాయంలో అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించడం న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, మాదిగ విద్యార్థి ఫెడరేషన్ తో పాటు పలు దళిత సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించి ఆయన త్యాగాలను కొనియాడారు. అలాగే సప్తగిరి కళాశాలల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఎంటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ, జీవితం అనేది కష్టాలను జయించి శిఖరాలను అధిరోహించిన మహత్తర గాథ. సామాజిక అసమానతలు, అణచివేతలు, వివక్షల మధ్య జన్మించిన అంబేద్కర్ విద్యనే ఆయుధంగా తీసుకుని ప్రపంచస్థాయి మేధావిగా ఎదిగారని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే అనేక అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ, ఆయన వెనుకడుగు వేయలేదని, "విద్య పొందండి, సంఘటితంగా ఉండండి, పోరాడండి" అనే ఆయన సందేశం కోట్ల మందికి మార్గదర్శకంగా మారిందని తెలిపారు. కేవలం తనకోసం కాదు, సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారని చెప్పారు. భారత రాజ్యాంగ రూపకర్తగా, ఆయన సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను రాజ్యాంగంలో స్థాపించారని, అందుకే ఆయన్ను "భారత రాజ్యాంగ శిల్పి"గా గౌరవిస్తారని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు నేటి సమాజాన్ని మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. పరిస్థితులు ఎలా ఉన్నా, విద్యను పట్టుదలతో అభ్యసిస్తే జీవితం మార్చుకోవచ్చని, సమానత్వం కోసం, న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ జీవితం మనకు స్ఫూర్తినిస్తుందని వివరించారు. డా. అంబేద్కర్ జీవితం మనకు ధైర్యం, పట్టుదల, సమానత్వం అనే విలువలను నేర్పుతుందని, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం లో గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల, ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యార్థి, కార్మిక సంఘాల ప్రతినిధులు, న్యాయవాదులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం -గోడ పత్రికల విడుదల

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అగ్నిమాపక వారోత్సవాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అగ్నిమాపక కేంద్రం లో అగ్నిమాపక కేంద్రం అధికారి ప్రభాకర్ ఆధ్వర్యం లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, వీరయ్య, బాలాజీ తదితరులు పాల్గొని అగ్నిమాపక వారోత్సవాల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రతి ఏటా తరహాలోనే ఈ ఏడాది కూడా "సురక్షిత పాఠశాలలు, సురక్షితమైన ఆసుపత్రులు, అగ్ని మాపక భద్రత పై స్పృహ ఉన్న సమాజం మంటలను నివారించడానికి కలిసి పని చేయ్" అనే నినాదంతో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. గత 1944 ఏప్రిల్ 14 వ తేదీన ముంబై ఓడరేవులోని విక్టోరియా డాక్ యార్డులో జరిగిన అగ్ని ప్రమాదంలో విధి నిర్వహణలో ఉన్న అధికారులు సిబ్బంది, 66 మంది మరణించగా, చాలా మంది గాయపడ్డారని, ఈ సంఘటన గుర్తుగా అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా గృహాలు, కర్మాగారాలు, గోదాములు, గ్యాస్ , పందిర్లు, గ్రామీణ ప్రాంతాలలో గడ్డివాములు, వారు తీసుకోవలన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా అగ్నిమాపక విధులు, అగ్ని ప్రమాదాల నివారణపై వారోత్సవాలను పురస్కరించుకొని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాలు ఎక్కడైనా జరిగితే వెంటనే 08556 220888(101 )కు ఫోన్ చేసి సహాయాన్ని కోరవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య నుండి విముక్తి కల్పించండి

### -32 వ వార్డు అహ్మద్ నగర్ మహిళల విన్నపం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం మున్సిపల్ పరిధిలోని 32వ వార్డు అహమ్మద్ నగర్ లో డ్రైనేజీ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారులు తగిన చర్యలు తీసుకుని సమస్య పరిష్కరించాలని స్థానిక మహిళలు విన్నవించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వార్డుకు చెందిన మహిళలు సారమ్మ, తబస్సుమ్, నాజియా, హాజరా, అయిషా, ముబారక్ పాత్రికేయులతో మాట్లాడారు. తమ వార్డు లో 20 అడుగుల వెడల్పు గల మురికి కాలువలో వచ్చే మురికి నీరంతా ఇళ్లల వద్ద పొంగిపోవడంతో ఆ దుర్వాసనకు రోగాలతో బాధపడుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. తరచూ రోగాల బారిన పడి ఆస్పత్రుల్లో చికిత్సలు చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో ఎన్నోసార్లు ఈ సమస్యను పరిష్కరించాలని అప్పట్లో ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఏమాత్రం ఫలితం లేకుండా పోయిందన్నారు. మురికి నీరు ఇళ్లలోకి వస్తుండడంతో వాటిని శుభ్రం చేసుకునేందుకు అనేక అగచాట్లకు లోనవుతున్నట్లు పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం, రాత్రి అన్న తేడా లేకుండా దోమలు స్వైరవిహారం చేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని ఆ కాలువకు మరమ్మతులు చేసి మురికి నీరంతా నిల్వ ఉండకుండా సదవుగా ప్రవహించేలా చూడాలని మహిళలు విజ్ఞప్తి చేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యక్తిత్వం ఆలోచన విధానం ఒక వర్గానికి పరిమితమైనవి కావు

- కులమతాలో అడ్డ గోడలను లేని సమాజాన్ని నిర్మించడమే అంబేద్కర్ కళా...
- అంబేద్కర్ హేతు బద్ధత, మానవత్వం అనే రెండు కళ్లనే నమ్ముకున్నారు.
- అంబేద్కర్ జయంతి వేడుకలలో యమాల సుదర్శనం..



మదనపల్లి,ప్రజాభూమి ప్రతినిధి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యక్తిత్వం, ఆలోచన విధానం ఒక వర్గానికి పరిమితమైనవి కావని అయన అందరివాడన్న విషయం తెలుసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ యమల సుదర్శనం కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం మాల మహానాడు నాయకులు మదనపల్లి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమాల సుదర్శనం మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నత విద్యను అభ్యసించి, దేశంలో అత్యున్నత పదవులను అధిరోహించనప్పటికీ, తన మూల లను తన వారు పడుతున్న బాధలను ఆయన మర్చిపోలేదని వ్యక్తిగత ఎదుగుదల కన్నా సామాజిక ప్రయోజనాన్ని మిన్నాన్ని చాటిచెప్పిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రజాస్వామ్యం అంటే ఐదేండ్లకు ఒకసారి ఓటు వేయడం కాదు అది ప్రజల మధ్య ఉండే సోదర భావమని స్పష్టంచేశారు. ఒకరి కష్టాన్ని మరొకరు పంచుకోవడం కులమతాలు అడ్డగోడలు లేని సమాజాన్ని నిర్మించడమే అంబేద్కర్ కళా అని ఆయన తెలిపారు. అంబేద్కర్ బాల్యం నుండి నిత్యం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉన్నత పదవులను సాధించడం జరిగిందన్నారు. పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గది వంటిది అని నమ్మిన అంబేద్కర్ వ్యక్తిగత గ్రంథాలలో 50 వేలకు పైగా పుస్తకాలు ఉండేవిని, లండన్ మ్యూజియంలో గంటల తరబడి చదువుతూ లైబ్రరీ మూసివేస్తే వరకు అక్కడే గడపడం జరిగిందన్నారు. తన వచ్చిన సంపాదనలో ఎక్కువ భాగం పుస్తకాలకి వెచ్చించిన ఆయన జ్ఞానమే అసలైన సంపదని, అదే మనిషిని బానిసత్వం నుంచి విముక్తి చేయగలరని నిరూపించిన మేధావి అంబేద్కర్ని ఆయన కొరియడారు. కుల నిర్మూలన కోసం అంబేద్కర్ పోరాడుతూనే దేశ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పనలో చూపిన చొరవ సాధారణం తన జ్ఞానాన్ని సిద్ధాంతాలకే పరిమితం చేయకుండా దేశ నిర్మాణంలో కార్యాచరణగా మారారని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ఒక బలమైన చట్టబద్ధమైన వ్యవస్థను మనకు అందించడం జరిగింది అన్నారు. ఆయన ఆలోచన విధానంలో స్త్రీ పురుష సమానత్వం అనివార్యమైన భాగం. హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు ఆస్తి హక్కు స్వేచ్ఛ కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ఆయనలోని విశ్వజనీన మానవత వాదని చాటుచూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యమాల చంద్రయ్య, గుండా మనోహర్, మల్లెల మోహన్, ఎలక్ట్రిషన్ మోహన్, లక్ష్మీపతి, కొప్పల రమణ, ప్రశాంత్, సిటిఎం రమణ, గంగాధర్, అమర, సూరి, మహిళ నాయకురాలు యమాల మార్తమ్మ, శారద రాజ్, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు -- బహుముఖ ప్రజ్ఞాశాలి- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

### నవ భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడలే ఆదర్శం కావాలి - శాసనసభ్యులు షాజహాన్ భాష

### మదనపల్లిలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

ప్రజా భూమి బ్యూరో మదనపల్లి

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలి అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మదనపల్లిలోని శేష సాయి కళ్యాణ మండపంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష, ఇన్‌చార్జ్ డిఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని డా.బిఆర్.అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిని ఒకే వర్గానికి చెందిన నాయకుడిగా చూడడం సరైంది కాదని, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు సమాజంలోని ప్రతి వర్గానికి మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను స్థాపించడానికి



ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు మాత్రమే కాకుండా మహిళలు, కార్మికులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కూడా విస్తృతమైన హక్కులు లభిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.ఏం. పర్వీన్ తాజ్, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భావన, మదనపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జి.శివరాం, రాష్ట్ర మాల మహానాడు ప్రెసిడెంట్ వై. సుదర్శనం, డివిఎంసి మెంబర్లు పి.శ్రీనివాసులు, చంద్రశేఖర్, ఎస్. రామకృష్ణ, జి.వెంకటరమణ, బాస్ పి.టి.యం.శివప్రసాద్, ఏం.ఆర్.పి.ఎస్.నరేంద్ర, బహుజన సేన చందు, ఎస్సీ ఎస్టీ నాయకులు బొజ్జప్ప, దివాకర్, పోతపోలు రెడ్డప్ప, పి.వెంకటరమణ , దళిత సంఘర్షణ సంస్థ చిన్నప్ప, బి.రమణ వివిధ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల టౌన్ లో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కె. విజయమ్మ, నియోజకవర్గ ఇన్-ఛార్జ్ శ్రీ కె. రితేష్ రెడ్డి మరియు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బొజ్జ రోసన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ కన్న సమసమాజ స్థాపన కలలను సాకారం చేయడమే లక్ష్యంగా, కూటమి ప్రభుత్వం అణగారిన వర్గాల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్ అండ్ బి డైరెక్టర్ సాధన కారి రంతు, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, వైస్ చైర్మన్ బసిరెడ్డి రవికుమార్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కల్లూరి కృష్ణారెడ్డి మరియు బంగారు గురువు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య, రంగసముద్రం పంచాయతీ ఎంపీటీసీ కల్వకురి రమణ, పోరుమామిళ్ల టౌన్ సర్పంచ్ యనమల సుధాకర్, పోరుమామిళ్ల మండలం క్లస్టర్ ఇంచార్జ్ కొండా కృష్ణారెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి కలసపాడు మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు పాపు దీపు మల్లికార్జునరెడ్డి బద్వేల్ క్లస్టర్ ఇంచార్జ్ వేముల రామచంద్రారెడ్డి గోపవరం వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి టిఎన్ఎస్ఎఫ్ స్టేట్ సెక్రటరీ బోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి దమ్మనపల్లి సర్పంచ్ సత్యరాజు, దానంగిరి నగర్ బూత్ ఇంచార్జ్ బండి ఓబులేసు దమ్మనపల్లి ఆయకట్టు చైర్మన్ పటాభిరెడ్డి గురప్ప స్వామి టెంపుల్ చైర్మన్ మల్లికార్జునరెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఇమామ్ హుస్సేన్, పోరుమామిళ్ల టౌన్ పార్టీ అధ్యక్షుడు తు పల్లి మస్తాన్ అన్వర్ కరిముల్లా లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి రోహిత్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లేత మిషన్ షరీఫ్ పోరుమామిళ్ల టౌన్ మాజీ సర్పంచ్ బెజ్జం భాష కూటమి నాయకులు, సామాజిక కార్యకర్తలు,అంబేద్కర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్‌కు జోహార్లు అర్పించారు.

## కడప-చెన్నై జాతీయ రహదారిపై తప్పిన పెను ప్రమాదం లారీ బోల్తా, డ్రైవర్‌కు గాయాలు

ప్రజాభూమి, సిద్ధవటం: కడప-చెన్నై జాతీయ రహదారిపై సిద్ధవటం మండలం కనుమలోపల్లి సమీపంలో మంగళవారం ఉదయం ఘోర ప్రమాదం తప్పింది. జిందాల్ నుండి ఐరన్ లోడుతో తిరుపతికి వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ రాజధాని యాదవ్‌కు తల, భుజంపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనంలో బాధితుడిని మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ మరియు స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సిద్ధవటంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు, సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమని, ఎన్నో కష్టాలను ఎదుర్కొని విద్యావంతుడై దేశానికి దిశానిర్దేశం చేసే రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా, రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్బారెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు...

### సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ చేసిన సేవలు స్మరణీయం




ప్రజాభూమి పోరుమామిళ్ల :
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాశినాయన మండల కేంద్రమైన నరసాపురంలో తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ మెంబర్, యంబడి పోలయ్య హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా యంబడి పోలయ్య మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు.అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ స్మరణీయమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వరికుంట్ల బాబు, మండల ప్రధాన కార్యదర్శి కిరణ్,మండల కమిటీ సభ్యులు ఓబయ్య, జయరాములు, రామాంజనేయులు,జీవన్,రాజు,మనీష్, శ్రీనాథ్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సీఐగా శ్రీహరి బాధ్యతల స్వీకారం

### టీడీపీ నాయకుల మర్యాదపూర్వక భేటీ

ప్రజాభూమి, ఒంటిమిట్ట: రాష్ట్ర ప్రాధాన్యత కలిగిన ఆధ్యాత్మిక క్షేత్రం ఒంటిమిట్ట పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీహరిని తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర అధికారిక దేవాలయమైన ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయ పరిధిలో సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని పేర్కొన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ నరసింహారాజు బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో కొత్త సీఐ శ్రీహరి సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, పోలీస్ శాఖకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ శ్రీహరి మాట్లాడుతూ.. ఒంటిమిట్టలో శాంతిభద్రతల పరిరక్షణకు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు.



## రాజ్యాంగ హక్కుల ప్రదాత అంబేద్కర్ ఆశయ సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం -అతికారి క్రిష్ణ

ప్రజాభూమి, నందలూరు: రాజ్యాంగ హక్కుల ద్వారా అట్టడుగు, పేద, బలహీన వర్గాలకు న్యాయం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని జనసేన రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ కొనియాడారు. మంగళవారం నందలూరులో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్య గ్రంథమైన భారత రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ దేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అంబేద్కర్ సూచించిన బాటలోనే నడుస్తోందని తెలిపారు. బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పేద ప్రజలంతా కూటమి వెంటే ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఆర్.టి.సి చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, టిడిపి రాజంపేట పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, కడితం రామ్మోహన్ నాయుడు, గురివిగారి వాసు, అతికారి చిన్న వెంకటయ్య, బాబీ తదితర కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

### -విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కూటమి శ్రేణులు



ప్రజాభూమి :పీలేరు:
మహోన్నత ఆశయాలతో సమానత్వమే ఊపిరిగా రాజ్యాంగాన్ని రూపొందించి, నవభారత నిర్మాణానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పునాదులు వేశారని కూటమి శ్రేణులు తెలిపారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం పీలేరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఆ మహనీయునికి స్మరించుకుంటూ పండుగ వాతావరణంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు కోటపల్లి బాబు రెడ్డి, పురం రామమూర్తి, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మాల మహానాడు నాయకులు ఏ. లక్ష్మీనారాయణ, ధరణ్ కుమార్, మల్లికార్జున, దుర్గా ప్రసాద్, సుభాష్, ఏపీ ఎస్సీ, ఎస్సీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట్ల శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ నాయకులు గండికోట వెంకటేష్, గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి కులమాలలు వేసి అన్నివాళ్లు వర్తించారు.

## కే అగ్రహారం లో ఘనంగాఅంబేద్కర్ జయంతి

### ముఖ్యఅతిథిటీడీపీ రాష్ట్ర ముదిరాజ్ సాధికార కమిటీ సభ్యులు మండ్ల రామాంజనేయులు




ప్రజా భూమి అన్నమయ్య బ్యూరో
కే అగ్రహారం గ్రామపంచాయతీ సచివాలయ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ముదిరాజ్ సాధికారత కమిటీ సభ్యులు మండల రామాంజనేయులు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిధి మండల రామాంజనేయులు భారత రాజ్యాంగ నిర్మాత కాక భారతదేశంలోని ప్రజలకు సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అని భారత దేశంలోని అన్ని వర్గాలు రాజకీయ ఆర్థిక సామాజిక సమానత్వాన్ని ఆకాంక్షించిన గొప్ప మేధావి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గంగాల శ్రీనివాసులు, ఓబుల్ రెడ్డి, రామ్ మోహన, మాజీ సర్పంచ్ రమణ, వైయస్ రమణ, వేముల మల్లికార్జున, కుర్నూతల పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాజా కుమారి పంచాయతీ సెక్రటరీ వెంకటేష్ సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి- విగ్రహానికి ఘన నివాళులు

### - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రామముని రెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. మహిళల విద్య, హక్కుల సాధన కోసం కూడా అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్, దక్కా రమేష్, మడక శ్రీను, పూలబక్షు, మాబూషరీఫ్, గిరి, కొండయ్య, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజభూమి :పీలేరు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా నాయకుడు ముల్లంగి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు హాజరై బాస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు . అనంతరం కార్యక్రమం ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన ఏకైక నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,ఆయన రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు అన్ని సదుపాయాలు కల్పించకపోతే వారు ఇప్పటికీ దారిద్ర్యంలో మగ్గిపోతు ఉండేవారని,అదేవిధంగా ప్రపంచంలోని అన్ని దేశాల్లో అమలులో ఉన్న రాజ్యాంగాలను అంబేద్కర్ పరిశీలించి బలహీన వర్గాల ప్రజలకు అభివృద్ధి కొరకు తన ఆరోగ్యం క్షీణిస్తున్న తన ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం తీసుకొని భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని రూపొందించారని,రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు విధులతో ప్రజలందరూ శాంతి సౌభ్రాతృత్వం తో జీవిస్తున్నారని ప్రతి ఒక్కరు స్వేచ్ఛ సమానత్వం తో జీవించడానికి రాజ్యాంగమే ప్రధాన కారణమని,మహిళలకు పురుషులతో సమాన హక్కులతో పాటు, 18 సంవత్సరాల నిండిన ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించారని,రాజ్యాంగ సృష్టికర్త గానే కాకుండా దేశానికి మొట్ట మొదటి న్యాయ శాఖ మంత్రిగా పని చేశారని వీరు అన్నారు.కావున దేశ పౌరులందరూ రాజ్యాంగం లోని అంశాలను గౌరవించి అమలు జరిగేందుకు సహకరించడం ద్వారానే డాక్టర్ అంబేద్కర్ కు నిజమైన నివాళి అని వీరు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముల్లంగి కృష్ణయ్య, వంగిమల్ల గురునాథ ,పల్లెపోగు హరినాథ, ముల్లంగి గురవయ్య, యర్రబల్లి జనార్ధన్, ఆంజనేయులు వర్ల చంద్రయ్య,సి. హరిబాబు,కుమార్ రాజా ,రెడ్డి చందు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 15 ఏప్రిల్ 2026

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం - ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి



చంద్రగిరి నియోజకవర్గం యర్రావారిపాలెం మండలంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. యర్రావారిపాలెంకు చేరుకున్న ఎమ్మెల్యేకి దళిత సంఘాల నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వారితో కలసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన పోరాటాల ఫలితం అంటరానితనం నిర్మూలనకు తోడ్పడ్డారు . దళిత హక్కులు కోసం పోరాటం, మహిళల సాధికారత కోసం, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1947 ఆగస్టులో 29వ రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి ముసాయిదా కమిటీకి అధ్యక్షుడుగా ఎన్నిక అయ్యారు.అంబేద్కర్ వివిధ వర్గాల ప్రజల ఆకాంక్షలను మరియు దేశ సమగ్రతను దృష్టిలో ఉంచుకుని రాజ్యాంగాన్ని రూపొందించారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం సమానత్వం, న్యాయం మరియు సౌభ్రాతృత్వం వంటి విలువలకు ప్రాధాన్యతనిచ్చారని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచి పెట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని . ఈ కార్యక్రమంలో దళిత సంఘాలు , కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# 17న ఆర్ సి పురం పోలీస్ స్టేషన్లో సీజ్ చేసిన వాహనాల బహిరంగ వేలం - ఎస్సై భక్తవత్సలం

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



కరోనా సమయం 2020 సంవత్సరంలో రామచంద్రపురం పోలీస్ అధికారుల తనిఖీలలో అక్రమంగా నాటు సారా తరలిస్తూ పట్టుబడి సీజ్ చేసిన ద్విచక్ర , బుల్లోరా, ఆటో, టాటా ఏసీ వాహనాలను 17వ తారీఖున ఆర్ సి పురం పోలీస్ స్టేషన్ ఆవరణంలో బహిరంగవేలం వేయనున్నట్లు ఎస్సై భక్తవత్సలం తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ అండ్ ప్రొఫెషన్ డిప్యూటీ కమిషనర్ చిత్తూరు వారి ఆదేశాల మేరకు తిరుపతి అసిస్టెంట్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరిండెంటెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు బహిరంగవేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వ్యక్తులు రూ. 5వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చు అన్నారు. బహిరంగ వేలం పాటలో వాహనాలు దక్కించుకున్న వ్యక్తులు పూర్తి నగదును చెల్లించి వాహనాలు తీసుకెళ్లవచ్చు అన్నారు. ఆ వాహనాలకు సంబంధించిన వాహన రికార్డులను తిరుపతి ఆర్టీవో అధికారులు ద్వారా అందిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ ఓబుల్ రెడ్డి, రాజశేఖర్, వెంకటేష్, సిబ్బంది మహేష్, శ్రీనివాసులు, రఘు, దివ్య, హేమ్లాల్ భాషలు పాల్గొన్నారు.

# పాకాలలో ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో భాగంగా పాకాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మంగళవారం ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్యే జయదేవ నాయు డు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయనచేసిన సేవలు గురించి మాట్లాడారు. అనంతరం అల్పాహారం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మొగరాల డివిజన్ అధ్యక్షుడు మొగరాల హరిప్రసాద్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి,మునీర్ బాయ్,భాస్కర్ నాయుడు,లోకనాథ్ రెడ్డి,భాను,మధు,రహీం భాయ్, రమేష్,బాబు రెడ్డి,గౌతమి, వినాయక, శివ,మోహన్, కుమార్, వైఎస్ఆర్ సీపీ కుటుంబ సభ్యులు,వివిధ దళిత సంఘాల నేతలు,సభ్యులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతికి టాస్క్ ఫోర్స్ లో ఘనంగా నివాళులు.!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:( తిరుపతి)

రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ జె. కులశేఖర్ అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. తరువాత ఆయన మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామ్యం దేశంగా మన దేశం నిలవడానికి ఆయన రూపొందించిన భారత రాజ్యాంగమే కారణమని కొనియాడారు. ఆ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ బాధ్యతాయుత పౌరుడుగా మనం ఉండాలని సూచించారు. తరువాత అధికారులు, సిబ్బంది అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వీ. శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్, సీఐ ఖాదర్ బాషా, ఎస్ఐ రఫీ, ఎఫ్ఆర్వోలు సుభాష్, వెంకట సుబ్బయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## - ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఐపిఎస్



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

రాజ్యాంగ స్ఫూర్తిని పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తిరుపతి జిల్లా ఎస్ పి. ఎల్ సుబ్బారాయుడు అన్నారు.తిరుపతి జిల్లా : భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., ఘనంగా నివాళులు అర్పించారు. ఈ జయంతిని పురస్కరించుకొని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి గౌరవ నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశిష్ట సేవలను స్మరించుకుంటూ, ఆయన భారత రాజ్యాంగ రూపకల్పనలో పోషించిన కీలక పాత్రను కొనియాడారు. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మౌ పట్టణంలో జన్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్ప విద్యావేత్త, న్యాయవాది, సామాజిక సంస్కర్తగా దేశానికి అమూల్యమైన సేవలు అందించారని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అలాగే పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసి, అంటరానితనం, వివక్ష నిర్మూలన కోసం నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడిగా అంబేద్కర్ అని పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానమనే సూత్రాన్ని రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించిన మహోన్నత వ్యక్తిగా ఆయనను కొనియాడారు.- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకమని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు- ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన) రవి మనోహర్ ఆచారి (శాంతి భద్రతలు) శ్రీనివాసులు (క్రైమ్స్), పోలీస్ అధికారులు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 10.10 కోట్లతో గొల్లవనిగుంటలో ఆధునిక క్రీడా స్టేడియం నిర్మాణం..!

- సి ఎస్ ఆర్ - పి పి పి-మోడల్ ద్వారా ప్రాజెక్ట్ అమలు..
- క్రీడాకారుల కోసం అకాడమీ, ప్రజల కోసం వాకింగ్ ట్రాక్..
- చంద్రగిరిలో రూ. 3.25 కోట్లతో మల్టీపర్పస్ ఇండోర్ హాల్ నిర్మాణం
- "శ్రీ నారా రామమూర్తి నాయుడు క్రీడా ప్రాంగణం"గా నామకరణం
- తిరుపతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బాక్సింగ్ రింగ్ నిర్మాణం..
- కరణం మల్లేశ్వరి పేరుతో వెయిట్‌లిఫ్టింగ్ అకాడమీ ప్రణాళిక..
- గూడూరు, సూళ్లూరుపేటలో క్రీడా మౌలిక సదుపాయాలవిస్తరణ
- బుధవారంనారా లోకేష్ చే ప్రారంభోత్సవం..





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

గొల్లవనిగుంటలో ఆధునిక క్రీడా స్టేడియం నిర్మాణం లో భాగంగా బుధవారం శాప్ చైర్మన్ రవి నాయుడు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ, దాదాపు రూ. 10.10 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ మరియు తుడ సహకారంతో ఈ స్టేడియం సమన్వయంగా నిర్మించబడిందని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సిఎస్ఆర్-పిపిపి మోడల్ ద్వారా ఈ గ్రౌండ్ నిర్మాణం చేపట్టడం జరిగిందనివివరించారు. ఈ క్రీడా ప్రాంగణంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆర్చరీ వంటి క్రీడలను నిర్వహించేందుకు అనుకూలమైన మైదానాలు ఏర్పాటు చేయబడ్డాయని చెప్పారు. అలాగే ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక అకాడమీని ఏర్పాటు చేసినట్లు, ప్రజల కోసం వాకింగ్ ట్రాక్ కూడా నిర్మించబడినట్లు తెలిపారు. ఒక సందర్భంలో నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఒక విద్యార్థి తిరుపతిలో సరైన క్రికెట్ గ్రౌండ్ లేదని అడిగిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడా రంగంపై ప్రత్యేక దృష్టి సారించి, తిరుపతిలో మెరుగైన క్రీడా వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు చదువుకున్న చంద్రగిరి బాయ్స్ హై స్కూల్‌లో రూ. 3.25 కోట్ల వ్యయంతో మల్టీపర్పస్ ఇండోర్ హాల్ నిర్మించబడిందని తెలిపారు. ఇందులో రెండు బ్యాడ్మింటన్ కోర్టులు, చెస్, టేబుల్ టెన్నిస్, యోగా మరియు జిమ్ సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డాయి. చంద్రగిరి ప్రాంతం ఒకప్పుడు హాకీకి కేంద్రంగా నిలిచి అంతర్జాతీయ మ్యాచ్‌లను కూడా నిర్వహించిన ఘనత కలిగి ఉందని గుర్తుచేశారు.అలాగే, రెండుసార్లు ఒలింపిక్స్‌లో పాల్గొన్న రజిని చంద్రగిరిలోనే శిక్షణ పొందినట్లు తెలిపారు. మాజీ శాసనసభ్యులు నారా రామమూర్తి నాయుడు సేవలను స్మరించుకుంటూ, క్రీడా సంఘాల అభ్యర్థన మేరకు ఆ ఇండోర్ హాల్‌కు "శ్రీ నారా రామమూర్తి నాయుడు క్రీడా ప్రాంగణం"గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. ఆయన హయాంలో మహిళల కబడ్డీ లీగ్‌ను ప్రారంభించడం, అలాగే ఉమెన్ వరల్డ్ కప్‌ను తీసుకురావడం జరిగినట్లు తెలిపారు. చంద్రగిరిలో హాకీ ఫీల్డ్‌తో పాటు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ కోర్టులు కూడా ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. అలాగే సుమారు 200 మంది క్రీడాకారులు వసతి పొందే విధంగా అకాడమీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఇక తిరుపతి లోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోఅంతర్జాతీయ ప్రమాణాలతో బాక్సింగ్ రింగ్ నిర్మాణం జరుగుతోందని, దీనిని నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే ఒలింపిక్ వెయిట్‌లిఫ్టర్ కరణం మల్లేశ్వరి పేరుతో వెయిట్‌లిఫ్టింగ్ అకాడమీని ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. గూడూరులో రూ. 2.25 కోట్లతో మల్టీపర్పస్ ఇండోర్ హాల్ నిర్మాణం పూర్తి చేసినట్లు, సూళ్లూరుపేటలో కూడా రూ. 2.75 కోట్లతో అవుట్‌డోర్ మరియు ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఫ్లెమింగ్ ఫెస్టివల్ సందర్భంగా అక్కడ కూడా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మైదానాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. బుధవారం నారా లోకేష్ తో పాటు తిరుపతి జిల్లా ఇన్‌చార్జ్ అనగానే సత్య ప్రసాద్ మరియు రవాణా మరియు క్రీడాశాఖ మంత్రి మండెపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నారా లోకేష్ క్రీడాకారులతో సమావేశమై క్రీడా అభివృద్ధిపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

# శ్రీ శతచండీ పారాయణ సహిత చండీ మహాయజ్ఞము అంకురార్పణ

## వైభవంగా శ్రీ శనీశ్వర స్వామి, శ్రీ అభయ హస్తా ఆంజనేయ స్వామి వారి ప్రాకారోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రాపురం

రామచంద్రాపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయా పురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర స్వామి ఆలయ ఆవరణంలో శ్రీ మహా మండలేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా మంగళవారం ఉదయం మహాగణపతి హోమం, గోపూజతో 40 మంది శ్రీ చండీ ఉపాసకులచే శ్రీ శత చండీ పారాయణ సహిత చండీ మహా యజ్ఞము అంకురార్పణ జరిగింది. అనంతరం క్షేత్ర మూల దైవం శ్రీ శనీశ్వర స్వామివారికి, క్షేత్ర పాలకులు శ్రీ అభయస్థ ఆంజనేయ స్వామి వారికి ప్రాకారోత్సవాన్ని ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ భక్తులతో కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీరామ జపం ఆంజనేయ స్వామి జపంతో అర్చకులు శని దోష నివారణ హోమం, నవగ్రహ దోష నివారణ, గణపతి హోమాలు మాట్లాడుతూ మూడు రోజులపాటు శ్రీ శతచండీ పారాయణ సహిత చండీ ప్రజల కుటుంబాల సౌఖ్యం, సమృద్ధి సుఖం సకల జీవుల సౌలభ్యం కొరకు చేస్తున్న శనీశ్వర స్వామి వారికి తైలాభిషేకం, నవగ్రహ పూజలు, నవగ్రహ నివారణ హోమాలు ప్రాప్తిస్తుందని తెలిపారు. ఈ మూడు రోజులు మహా శివ క్షేత్రాల నుంచి వచ్చిన 40





భక్తిశ్రద్ధలతో ప్రాకారోత్సవంలో పాల్గొన్నారు. ఉభయ దాతలకు జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మాధికారి మహా యజ్ఞం సంకల్పించడానికి కారణం లోక కళ్యాణార్థం, మహా యజ్ఞం అని తెలిపారు. ఆలయ చిత్ర దైవమైన శ్రీ చేయడం వల్ల ప్రతి ఒక్కరికి శాంతి, సుఖం, మంచి జీవితం మంది చండీ ఉపాసకులచే శత చండి పారాయణ సహిత మహాయుగంలో భక్తులందరూ పాల్గొని పూర్వజన్మ పాపాలను, దోషాల నుంచి విముక్తి పొందాలని తెలిపారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరించాయి. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. మహా యాగానికి విచ్చేసిన భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు అన్నదాన వితరణ చేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం:వేనాటి ఆనంద్ మాజీ సర్పంచ్ కారిపాకం

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కారిపాకం పంచాయతీలో 135 బి.ర్ అంబేద్కర్ గారి జయంతిని అంగరంగ వైభవంగా ఈ రోజు నిర్వహించారు... రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ,జయంతి సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు అంబేద్కర్ వారసులు నివాళులు అర్పిస్తూ అంబేద్కర్ సూచించిన మార్గంలో నడుద్దామని వేనాటి ఆనంద్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ సర్పంచ్ వేనాటి ఆనంద్, గ్రామ పంచాయతీ నాయకులు అధికారులు అయన విగ్రహానికి పూలమాల వేసి బాణాసంచా కలుస్తూ పండుగ వాతావరణంలో అయనకు నివాళి అర్పించారు... ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వేనాటి ఆనంద్ మాట్లాడుతూ:- ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని అయన స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు... అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. దళిత అభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని మాజీ సర్పంచ్ వేనాటి ఆనంద్ పిలుపునిచ్చారు...అనంతరం వేదికని అలంకరించిన పెద్దలకు శాలువాతో సత్కారించి సుమారు ఐదు వందలమందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి చిన్నారులకు డాన్స్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసారు... ఈ కార్యక్రమంలో కారిపాకం పంచాయతీ ప్రజలు రామారావు, నవీన్, వీరాస్వామి, సురేష్, మునస్వామి, రామారావు, రమణయ్య, రాములు, చంచయ్య, గోపాల్, హరి, రావణయ్య మరియు నాయకులు, అధికారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

## విధిగా గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం.

భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ స్వర్గీయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండలలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్ని ప్రభుత్వ, గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, గ్రామ సభలు నిర్వహించారు. మండలంలోని అనుపల్లి పంచాయతీ నూతుగుంటపల్లి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ బిందు మాధవి, దళిత నాయకులు, కూటమి నాయకులు భారీ కేక్ కట్ చేసి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఆర్ సి పురం కూడలి వద్ద దళిత సంఘాల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రక్షక బట్ట నిలయంలో సబ్ ఇన్స్పెక్టర్ భక్తవత్సలం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాలు అటహాసంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యు మధుసూదన్ రావు, డిప్యూటీ ఎంపీడీవో లు శ్రీనివాసులు, తేజోవతి, ఎంఈఓ మార్కండేయ నాయుడు, పంచాయతీ కార్యదర్శులు, హెడ్ కానిస్టేబులు ఓబుల్ రెడ్డి, జి శ్రీనివాసులు, సిబ్బంది సి మహేష్ హేమ్లాల్ భాషా, రఘు, దివ్య, టిడిపి నాయకులు వెంకటేష్ నాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, యారం. జోహార్ రాయల్ దళిత సంఘ నాయకులు జి సుధాకర్, నెల్లేపల్లి వెంకటేష్, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.





ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

బుధవారం 15 ఏప్రిల్ 2026

# స్విమ్స్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు సర్టిఫికేట్లు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:( తిరుపతి)



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్విమ్స్ యూనివర్శిటీ విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వ్యాస రచన మరియు ఎలొక్యూషన్ పోటీల విజేతలకు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్ చేతుల మీదుగా సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. సంచాలకుల కార్యాలయంలో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈసంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను స్విమ్స్ నందు ఆరోగ్యం కోసం ఐక్యంగా. విజ్ఞాన శాస్త్రానికి మద్దతుగా నిలవండి అనే థీమ్ తో ఘనంగా నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రామ్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు,ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ....లి ఆరోగ్య సంబంధిత ప్రతి నిర్ణయం సైన్సు ఆధారంగా ఉండాలని,



నిర్ధారణ, చికిత్స, ప్రజారోగ్య విధానాల వరకు శాస్త్రీయ ఆధారాలు కీలకమని పేర్కొన్నారు. తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తున్న ఈ కాలంలో, వైద్యులు మరియు ఆరోగ్య నిపుణులు ప్రజల్లో నమ్మకం పెంచే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. అనంతరంకమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. కె. నాగరాజ్ మాట్లాడుతూ వ్యాక్సినేషన్, పర్యావరణ ఆరోగ్యం వంటి రంగాల్లో శాస్త్రీయ పురోగతి అవసరమని, ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత ముఖ్యమని తెలిపారు. తదుపరి ఐ.ఎ.పి.ఎస్.ఎం జాతీయ స్థాయి క్విజ్‌ను అసోసియేట్ ప్రొఫెసర్ డా. వి. చంద్రశేఖర్ సమన్వయం చేశారు.ఈ క్విజ్ లో ఎంబి.బి.ఎస్ విద్యార్థినీలు ఎస్. పూజిత, పి. ఉషశ్రీ, బి.కౌశల్య హరిని విజేతలుగా నిలిచారు. వ్యాసరచన, ఎలొక్యూషన్ పోటీలను అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ ఐశ్వర్య సమన్వయం చేశారు. వ్యాసరచన పోటీలో విజేతలు: ఎం.బి.బి.ఎస్ : పి. ఉష శ్రీ, పి. నీరజ, జి. వైష్ణవి, అల్లైడ్ హెల్త్ సైన్సెస్ : కె. హేమావతి, కుసుమ కుమారి, ఫిజియోథెరపిలి : హేమ, తస్లీం ఎలొక్యూషన్ పోటీలో విజేతలు : ఎం.బి.బి.ఎస్ : జి. చార్మి, ఆఫ్రీన్ షేక్, జయంతి రెడ్డి, నర్సింగ్‌లి : ఐశ్వర్య, అల్లైడ్ హెల్త్ సైన్సెస్ : నాగరాజు లకు బహుమతులు ప్రధానం చేశారు.

# అడవికోడియంబేడులో ఇసుక మాఫియా బీభత్సం...

- ఇతర రాష్ట్రాల గ్యాంగ్ దండయాత్ర... అడవికోడియంబేడు వాగు గర్భం దోపిడీ!
- రాత్రి వేళల్లో భారీ టిప్పర్లతో తమిళనాడుకు ఇసుక అక్రమ రవాణా
- అధికారుల మౌనంపై గ్రామస్తుల ఆగ్రహం!



ప్రజా భూమి ప్రతినిధి పిచ్చాటూరు.

తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం అడవికోడియంబేడు ప్రాంతంలో ఇసుక మాఫియా బీభత్సం సృష్టిస్తోంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులు స్థానికులతో కలిసి ఇక్కడ మట్టి--ఇసుక మాఫియాను నడుపుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం అయ్యప్ప నాయుడు కండ్రిగ ప్రాంతంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులతో కలిసి గత రెండు నెలలుగా వాగులో అక్రమంగా ఇసుక తవ్వకాలు కొనసాగిస్తోంది. ఉదయం సమయంలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తుండగా, రాత్రి వేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ టిప్పర్లలో ఇసుకను లోడ్ చేసి తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రతిరోజూ వందలాది ట్రాక్టర్లు, టిప్పర్లు ఈ అక్రమ రవాణాలో పాల్గొంటున్నాయని సమాచారం. గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు నది పరిధిలో ఇసుక తవ్వకాలకు నిషేధం విధించినప్పటికీ, ఆ ఉత్తర్వులను పట్టించుకోకుండా మాఫియా యంత్రాలతో వాగు గర్భాన్ని ఛిద్రం చేస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలు, పొక్లెయిన్లతో నదిలోనే రోడ్లు వేసి ఇసుకను దోచుకుంటున్నారు. అక్రమ తవ్వకాలపై ఎవరైనా ప్రశ్నిస్తే "మాకు అన్ని అనుమతులు ఉన్నాయి... మా వెనుక పెద్దల అండ ఉంది" అంటూ మాఫియా బెదిరింపులకు దిగుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ అక్రమ దందా కళ్లముందే కొనసాగుతోందని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భూగర్భ జలాలు పడిపోవడంతో భవిష్యత్తులో తీవ్ర నీటి సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. అడవికోడియంబేడు ప్రజల భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ ఇసుక తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగాల్సిన అవసరం ఉంది - జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



తిరుపతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి ఆయన చేసిన విశిష్ట సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి డిఆర్ఓ నరసింహులు తదితరులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి అమూల్యమైన సేవలు అందించారని, సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా ప్రాధాన్యంపై ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.సమాజంలో సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమని, అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత అందరిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



రామచంద్రాపురం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలోని దళితులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు వల్లేటి భాను కుమార్ రెడ్డి, గిరిధర్ రెడ్డి లు మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యానికి అంబేద్కర్ రాజ్యాంగమే బలమైన పునాది అని కొనియాడారు అంబేద్కర్ ఆశయాలను కేవలం జయంతి వేడుకలకే పరిమితము చేయకుండా ప్రతిరోజూ ఆచరణాలు పెట్టాలని పిలుపునిచ్చారు విద్య, సామాజిక న్యాయం సమానత్వ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాలపర్తి సునీల్ బాబు యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా జయంతి ఉత్సవాలను నిర్వహించారు ఈ జయంతి ఉత్సవాల్లో వేరు వేరుగా పాల్గొన్న వారిలో ముందుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నెల్లేపల్లి వెంకటేష్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు చంద్రబాబు, రాజేష్, మురళి, కుమార్, అశోక్, సుధాకర్, వెంకటరమణారెడ్డి, ఓరుగంటి చంగల్ రాయలు, మన్నాం నాగరాజు, బి చిరంజీవి, కపిల్, నరేష్, మోహన్, టిడిపి నాయకులు రవిప్రసాద్ , కుమార్,బిజెపి నాయకులు పొన్నా శంకర్ రెడ్డి, దామినేటి శివ, దళిత సంఘ నాయకులు మురళి, మణి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## చంద్రగిరిలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు -- సమానత్వ సందేశం ప్రతిధ్వనించింది.

తిరుపతి రూరల్, ఏప్రిల్ 14(ప్రజా భూమి)



చంద్రగిరి టవర్ క్లాక్ కూడలిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఆశయ పోరాట సమితి సభ్యులు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి, సీనియర్ లాయర్ రాజగోపాల్ మాట్లాడుతూ, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.శిక్షణే శక్తి, సంఘటితతే బలం, పోరాటమే మార్గం" అనే అంబేద్కర్ గారి సందేశం నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలు రాజకీయ, సామాజిక నాయకులు మరియు సమితి సభ్యులు పాల్గొన్నారు.

## తిరుపతి రూరల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- అవిలాల చెరువు వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు
- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో పాటు పెద్ద ఎత్తున హాజరైన పార్టీ నేతలు

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలంలోని గాంధీపురం పంచాయతీ అవిలాల చెరువు సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ముందుగా మాజీ మహిళా సర్పంచ్లు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వైఎస్ఆర్సీపీ నేతలు, దళిత సంఘాల నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, భారత దేశ పురోభివృద్ధికి దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జన్మదిన మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు మాత్రమే కాక అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావిగా కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కోట్లాది మంది గౌరవిస్తున్నప్పటికీ, కూటమి పార్టీ నేతలు దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావడంలేదని, రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆరోపిస్తూ ఇది భవిష్యత్ తరాలకు హానికరమని ఆందోళన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సీపీ తరపున జగనన్న నాయకత్వంలో అంబేద్కర్ ఆశయాల సాధన కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాదవరెడ్డి, వైఎస్ఆర్సీపీ నేతలు చెఅకుల జనార్ధన్యాదవ్, చిన్నియాదవ్, మన్నూరు శివ, జయకర్, కోటేశ్వరరావు, రాజా, ముని, మాజీ సర్పంచ్ మన్నూరు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సొంగా పురుషోత్తం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం,రేణిగుంట పట్టణంలో భారతీయ జనతా పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గత ఏడాది పర్యావరణ పరిరక్షణ ,కార్యక్రమ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు నాటిన మొక్కను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకుని సందర్శించారు, మొక్కకు నీరు పోసి, పర్యావరణ పరిరక్షణ పట్ల తమ నిబద్ధత , తమ అందరి బాధ్యత అని తెలిపారు. మహామేధావి అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. నివాళులర్పించిన అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ, భారతదేశ అభివృద్ధికి, సమానత్వానికి అంబేద్కర్ వేసిన పునాదులు ఎంతో బలమైనవని కొనియాడారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా జీవించేలా రాజ్యాంగాన్ని విశ్లేషించి, ప్రతిఫలాలనుఅందించిన మహనీయుడని బిజెపి నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర ముదలియార్ వెల్ఫేర్ , డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జీపాల్యం తేజోవతి,మండల అధ్యక్షులు ప్రేమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొంగా పురుషోత్తం, మాజీ వార్డ్ మెంబర్ ఎం,జి,రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏతెదేంద్రారెడ్డి రెడ్డి, పట్టణ అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు హరీష్, ఓబీసీ , దళిత, మోర్చా మండల అధ్యక్షులు ఆనంద్ , కేశవులు, యువ మోర్చా జిల్లా నాయకులు వేణు, శ్యామ్చంద్ , మనీ , మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహణ - తహసిల్దార్ లక్ష్మీనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన సేవలు అపారమని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం చేకూర్చేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు అయిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది మండలంలోని ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తి పట్టణంలో నిర్మాణంలో ఉన్న బలిజ భవనాన్ని జాతీయ కాపు ప్రచార కార్యదర్శి గోపి రాయల్ ఆధ్వర్యంలో కాపు సంఘం కమిటీ సభ్యులు సందర్శించారు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్



నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, పనుల నాణ్యతపై సంబంధిత నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా గోపి రాయల్ మాట్లాడుతూ, బలిజ భవనం సమాజానికి ఒక ఐక్యతా కేంద్రంగా నిలవాలని, భవిష్యత్తులో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా ఉపయోగపడేలా నిర్మాణం జరగాలని సూచించారు. నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కాపు సంఘం నాయకులు కూడా భవనం నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తూ, సమాజ అభివృద్ధికి ఇలాంటి వసతులు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.కోలా ఆనంద్. అంజూరు తారక శ్రీనివాసులు, సిద్దుల గారి ప్రసాద్ , ముత్యాల పార్థసారథి, చక్రాల మురళి మగరాల గణేష్ దుమ్ము రాయల్, ముని ఇంకా మొదలగు బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు

## ఎస్ టి యు,సిపిఐ పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద సిపిఐ, ప్రజా సంఘాలు, ఎస్ టి యు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచినా ఈ దేశంలో ఇంకా అస్పృశ్యత, అసమానతలు పూర్తిగా రూపుమాపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో రక్తదాతలకు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనమాల గురవయ్య ,దేవేంద్ర పెరిమిడి ,రొద్ద గోపి, చారులత, చందు ,జనార్ధన్ ,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పుట్టూరులోని రవికుమార్ గ్యాస్ ఏజెన్సీలో ఘనంగా మరియు గౌరవప్రదంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సిబ్బంది, డెలివరీ బాయ్స్ మరియు వినియోగదారులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం ప్రారంభంలో డా. అంబేద్కర్ గారికి పుష్పాంజలి ఘటించి, భారత రాజ్యాంగ శిల్పిగా మరియు సామాజిక న్యాయం, సమానత్వానికి పోరాడిన మహానుభావుడిగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డా. పి. రవికుమార్ మరియు హిందుమతి ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. వారు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ లో పేర్కొన్న ప్రాథమిక కర్తవ్యాలు, సమాన సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ దృష్టి, పీడితుల సాధికారత కోసం ఆయన చేసిన కృషి, అలాగే విద్య, ఐక్యత మరియు స్వాభిమానంపై ఆయన ప్రాముఖ్యతను వివరించారు. అంతేకాకుండా, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో అనుసరించాలని మరియు సమానత్వం, గౌరవం, సామాజిక సామరస్యాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారందరిలో గర్వభావం మరియు నూతన సంకల్పం ఏర్పడింది. చివరిగా స్వీట్లు పంచుకుని ఆనందంగా కార్యక్రమాన్ని ముగించారు.

# సత్యవేడు పోలీసు తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం..

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

అంబేద్కర్ విగ్రహం సాక్షిగా... సత్యవేడు పోలీసుల తీరుపై స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల్లో స్థానిక సీఐ, ఎస్ఐలు కనిపించకపోవడం, వారు ఇటీవల బాధ్యత తప్పి... ఇతరులకు కొమ్ముకాస్తున్నారని, పనికిమాలిన వారికి ప్రోటోకాల్ ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని నిప్పులు కక్కారు కార్యక్రమానికి హాజరైన ఏఎస్ఐ, సిబ్బందిని ప్రశ్నలతో ముంచెత్తారు ఆదిమూలం ఆగ్రహాన్ని చూసి స్థానికులు, అంబేద్కర్ అభిమానులు, స్థానిక న్యాయవాదులు నివ్వెర పోయారు అంబేద్కర్ అంటే.. సీఐ కు ఏమాత్రం గౌరవం లేకపోగా... అదే బాటలో ఎస్ఐ కూడా ఉన్నారని అక్కడే ఉన్న స్థానికులు ఆదిమూలం దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది ఇదిలా ఉండగా సీఐ వ్యవహార శైలి, తాజాగా ఆయన చేస్తున్న కార్యకలాపాలు, ఆయా మండలాల్లో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో వంటి విషయాలపై రాష్ట్ర, జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకెళ్లనున్నట్లు ఎమ్మెల్యే ఆదిమూలం స్థానికులకు తెలియజేశారని సమాచారం.



# ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## - జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్






ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు నారాయణవనం జడ్పీటిసి కోనేటి సుమన్ కుమార్ కొనియాడారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని భీముని చెరువు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో అరుణ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పీటిసి కోనేటి సుమన్ కుమార్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామసభలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వివక్షకు గురవుతున్న కాలంలో సమాజ స్థాపన లక్ష్యంగా ఆయన అహర్నిశ లు శ్రమించారని అన్నారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. అంతేకాకుండా విద్య ద్వారా మాత్రమే సామాజిక ఆర్థిక పురోగతి సాధ్యమని యువత అంబేద్కర్ అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. డాక్టర్ అంబేద్కర్ దురదృష్టవల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా తిరుపతి పోలీసుల ఘన నివాళులు



తిరుపతి రూరల్, ఏప్రిల్ 14(ప్రజా భూమి) భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించి ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించి సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని ఎస్పీ పేర్కొన్నారు.రాజ్యాంగ స్ఫూర్తిని పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చట్టం ముందు అందరూ సమానమనే భావనను కాపాడటంలో పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహర్ ఆచారి, శ్రీనివాసులు తదితరులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిమ్మకాయల ప్రత్యేక అలంకారంలో తాతయ్యగుంట గంగమ్మ తల్లి... జాతరకు ముందే భక్తుల రద్దీ"



తిరుపతి, ఏప్రిల్ 14(ప్రజా భూమి) తిరుపతిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారి జాతర వచ్చే నెల 5వ తేదీ నుంచి ఘనంగా ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయంలో భక్తి సందడి నెలకొంది. జాతర ప్రారంభానికి ముందు వచ్చే తొలి మంగళవారం సందర్భంగా అమ్మవారిని నిమ్మకాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ ప్రత్యేక అలంకారం ఆలయాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపగా, దర్శనార్థం వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గంగమ్మ తల్లి తిరుపతి ప్రాంత ప్రజల ఆరాధ్యదైవంగా, గ్రామదేవతగా ఎంతో విశిష్ట స్థానం కలిగి ఉంది. ప్రజల కష్టాలను తొలగించి, ఆయురారోగ్యాలు ప్రసాదించే అమ్మవారిగా భక్తులు విశ్వసిస్తారు. ప్రతి ఏడాది నిర్వహించే గంగమ్మ జాతరలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులు తీర్చుకుంటారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణ అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ చైర్మన్ నైనారు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి, సజావుగా దర్శనాలు నిర్వహించారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే భక్తుల రద్దీ పెరుగుతుండగా, రానున్న రోజుల్లో మరింత మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా -- సమానత్వ సందేశం మార్మోగించిన ఎస్వీ యూనివర్సిటీ.



తిరుపతి రూరల్, ఏప్రిల్ 14(ప్రజా భూమి) స్వర్గీయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ మెయిన్ గేట్ ముందు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ గాలి పుష్పలత, తిరునామలీ రూపేష్ బాబు, దస్తగిరి రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి అపారమైన సేవలు అందించారని, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి విలువలు నేటి యువత తప్పనిసరిగా అనుసరించాల్సినవని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న వివక్షలను తొలగించి ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలన్న ఆయన ఆలోచనలు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.అలాగే, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని అంబేద్కర్ కి గౌరవం వందనం తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలు అమలు చేయాలి -- దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ పిలుపు



తిరుపతి రూరల్, ఏప్రిల్ 14 (ప్రజా భూమి) స్వర్గీయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పార్థసారథి పాల్గొని ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు భారతదేశానికి రాజ్యాంగం అందించి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్య ద్వారా ఎదుగుదల అనే ఆయన సందేశాలు నేటికీ ప్రాసంగికమేనని తెలిపారు. ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, యువత అంబేద్కర్ ఆశయాలను తెలుసుకొని వాటిని ఆచరణలో పెట్టినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు పార్థసారథి మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, సమాన హక్కులు అందరికీ చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు.

## అక్రమణా వెంచర్ తొలగించిన : ఎమ్మార్వో భారతి



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు
బసవయ్య పాలెం పంచాయతీ పరిధిలో ఉన్న భూములు కోట్ల రూపాయలు పలుకు పలుకుతుండంతో బసవయ్యపాలెం చెరువును అక్కడ సూచిక బోర్డు ఏర్పాటు చేస్తున్న లెక్కచేయకుండా కొంతమంది చర్చి పేరుతో కబ్జా చేసి పెన్షన్ వేసిన విషయం తెలుగులోకి వచ్చింది ఈ సమాచారంతో స్పందించిన ఎమ్మార్వో భారతి భారతి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులను ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు చెరువు పరిధిలో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను క్రేన్ సాయంతో చెరువు పరిధిలో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించి అక్రమాలను పూర్తిగా క్లియర్ చేసి అక్రమంగా ప్రభుత్వ భూములను జోలకొస్తే సహించబోమని అధికారులు హెచ్చరించారు

## అగ్ని ప్రమాదాల వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు
అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తుందని ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్నిమాపక వారోత్సవాలను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆర్డీవో సత్యనారాయణ ప్రారంభించారు అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు జాగ్రత్తలు తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారోత్సవాలు నేటి నుండి నిర్వహిస్తున్నారని, అనేక అగ్ని ప్రమాదాల్లో ప్రాణ ఆస్తి నష్టం పలు ప్రాంతాల్లో జరిగిందనివీటినినివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలు అవగాహనపెంచుకోవాలని సూచించారు ఆర్డీవో సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య ,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,భారతి ,గురవయ్య ,హనుమంతరావు పాల్గొన్నారు.

## అఖండ భారతావని ముద్దుబిడ్డ డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- ఘనంగా బాబా సాహెబ్ అంబేత్కర్ జయంతి వేడుకలు
- పుత్తూరు, నారాయణవనంలో అంబేత్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే నివాళి



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం
అఖండ భారతావని ముద్దుబిడ్డ డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ అని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ జయంతిని పురస్కరించుకొని ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పుత్తూరు లోని అంబేత్కర్ భవన్ కు చేరుకొని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గజ మాలతో ఘనంగా నివాళి అర్పించారు.అనంతరం అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి సురక్షితమైన రాజ్యాంగాన్ని నిర్మించి డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ అందరి వాడయ్యారన్నారు.ఆ యుగ పురుషుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అనంతరం పుత్తూరు లోని కార్వేటినగరం కూడలి వద్ద, నారాయణవనం బైపాస్ రోడ్డు వద్దకు చేరుకొని బాబా సాహెబ్ అంబేత్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘన నివాళి అర్పించి, జన్మదిన కేక్ కట్ చేసి, ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు.పుత్తూరు అంబేత్కర్ భవన్‌లో జరిగిన సమావేశానికి భారీ సంఖ్యలో జనం తరలిరావడం విశేషం.

## గ్రామీణ ప్రాంత ప్రజల ముంగిటకే వైద్య సేవలు

### ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, కంటి వైద్య శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు.
గ్రామీణ ప్రాంత ప్రజల ముంగిటకే ఎం వి రావు ఫౌండేషన్ వైద్య సేవలు అందిస్తూ కార్పొరేట్ వైద్యాన్ని వారికి చేరువ చేస్తుందని ఎం.వి.రావ్ ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు పి. వి. ఎస్. నారాయణరావు అన్నారు. మంగళవారం కోట దళితవాడలో మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ఆవరణలో కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా ఎం వి రావు చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజల చేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి గూడూరు మేడిపల్స్ రక్తనిధి కేంద్రం ద్వారా రక్తదాత నుంచి రక్తాన్ని స్వీకరించారు. రక్తదాతలకు మెమెంటోలు పంపిణీ చేశారు. రమేష్ ఐ కేర్ నేతృత్వంలో గ్రామీణ ప్రాంత వాసులకు కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు



నిర్వహించి దృష్టిలోపం ఉన్నవారికి అత్యంత తక్కువ ధరకు కంటి అద్దాలు, కంటిలో శుక్లాలు పొరలు ఉన్నవారికి నెల్లూరు వాసన్ ఐ కేర్ నందు ఉచితంగా ఆపరేషన్ నిర్వహించినట్లు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఏప్రిల్ 15వ తేదీ బుధవారం కోట మండలం చంద్రుడు గ్రామంలో ఎం వి రావు ఫౌండేషన్ కార్యాలయంలో రెండు తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రతిభ కలిగిన 40 మంది ప్రతిభావంతులకు వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన వారికి ఘన పురస్కారం జరుగుతుందని ఆ ఏర్పాట్లు పూర్తయ్యాయని సన్మాన గ్రహీతలకు అత్యంత కుటుంబ సాంప్రదాయంతో వారికి షీల్డ్,సర్టిఫికేట్, గౌరవ సూచికంగా టోపీ తో శాలువాతో ఘనంగా సత్కరించనున్నామని లీలామోహన్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి రమేష్ ఐ కేర్ వైద్యులు వి రమేష్, కంటి వైద్య నిపుణులు ల్యాబ్ టెక్నీషియన్లు గ్రామ ప్రజలు రక్తదాతలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడవాలి

### -- జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు.
సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ కృషి చేయడంతో పాటు, రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చందశేఖర్ రావు కొనియాడారు. డాక్టర్ బీ.అర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగంలో ఆయన కల్పించిన హక్కులు మహిళలు, బలహీనవర్గాల ప్రజలందరికీ అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జనసేన పార్టీ గూడూరు నియోజకవర్గ పిఓసి కె.మోహన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని కొనియాడారు. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సాయికిరణ్ , వంశీ కృష్ణ,సాయి కృష్ణ , వసంత్, వీరమహిళ తులసి, లీగల్ సెల్ సుమన్,ఐటీ విభాగము శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి, చిల్లకూరు, ఏప్రిల్ 14
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల కేంద్రమైన చిల్లకూరు గ్రామంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు జై భారత్ నేషనల్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గొర్రెపాటి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ చేసిన విశిష్ట సేవలను ఆయన స్మరించారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ప్రసాద్, వైస్ చైర్మన్ తేజ, ప్రిన్సిపాల్ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం : గూడూరు ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకపోతే అణగారిన వర్గాల పరిస్థితి ఇంకా దారుణంగా ఉండేదని అందరూ ఉన్నతంగా జీవించాలని రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు కల్పించారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని 1టో వార్డు రైల్వే అండర్ పెట్టీ వద్ద సీనియర్ నాయకులు గోను శివకుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు అతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు నాయకులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్లే నేడు ఈ స్థాయిలో ఉన్నానని భగవంతుడితో సమానంగా ఆయన్ని ప్రతి ఒక్కరూ పూజించాలని సూచించారు సీనియర్ నాయకులు శివకుమార్ చిన్నతనం నుండి మమ్మల్ని ఎంతో ప్రోత్సహించారని తెలిపారు పేద ప్రజలందరూ నాకు అండగా ఉన్నారని వారికి ఎప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ,విక్రమ్ ,శివకుమార్ ,రవికృష్ణ,ప్రసాద్ ,శివ ,మురళి, శ్రీనివాసులు, భారతి, తదితరులు పాల్గొన్నారు

## బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం



**–డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్**

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు.
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గూడూరు పట్టణంలో బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ముందుగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అసోసియేషన్ సభ్యులకు, ప్రజలకు తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతులగుండా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు ఉద్యోగాలలో రాజకీయ పదవులలో ఎక్కడైనా రిజర్వేషన్ లభిస్తుందంటే అది రాజ్యాంగ పితామహుడు బిఆర్ అంబేద్కర్ గారి చలవేనని అన్నారు. బిఆర్ అంబేద్కర్ ఆశయాలతో ముందుకు వెళ్తూ బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ రిజర్వేషన్ వారు ఆయన జయంతి రోజున ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ ఇతర సభ్యులను ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గోను.మల్లి, కమతం. వినోద్, అశోక్, వెంకీ, మస్తాన్, సాయినాథ్, గోపి, పురుషోత్తం,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 11
బుధవారం 15 ఏప్రిల్ 2026

# అంబేద్కర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకం

## జై భీమ్ సేవాసమితి వ్యవస్థాపకులు చెంచర్ల ఆంజనేయులు



ప్రజా భమి బ్యూరో అన్నమయ్య

మంగళవారం లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో జై భీమ్ సేవాసమితి వ్యవస్థాపకులు చెంచర్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన లక్కిరెడ్డిపల్లి మండల తహసీల్దార్ క్రాంతి కుమార్ లక్కిరెడ్డిపల్లి మార్కెట్కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యనమల మదనమోహన్ మాట్లాడుతూ దేశ ప్రజల జీవితాల్లో వెలుగు నింపి దేశి చరిత్రను తిరగరాసిన మహోన్నత వ్యక్తి సంఘసంస్కర్త అంటరాని తనం అస్పృశ్యత కుల వివక్ష నిర్మూలన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహావినీయుడు భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అణగారిన వర్గాలలో సాంఘిక రాజకీయ నిత్య సమరశీలి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారని ఆ మహనీయుని ఆశయాలు కొనసాగించకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. దేశ ప్రజలకు హక్కులు రిజర్వేషన్లు ఓటు హక్కు కల్పించారని తెలిపారు. అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తప్పించిన మహానేత అన్నారు. ఆ మహనీయులు విద్యార్థి దశనుంచే అవమానాలను కష్టాలను ఎదుర్కొనే ఉన్నత చదువులు చదివి భావితరాలకు గ్రామ గ్రామాన ప్రజలు అంబేద్కర్ గారి ఆశయాలు సిద్ధాంతాలు భావజాలాన్ని ముందుకు తీసుకుపోవాలని ,భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని అంబేద్కర్ గారు దేశానికి ప్రజలకు ఆ మహనీయుడు చేసిన సేవలు కొనియాడారు వారి జీవితాన్ని విద్యార్థులు నేటితరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్ రామాంజనేయులు టీచర్ వెంకటకృష్ణ కార్యనిర్వాహకులు గంగాధర్ లక్కీ శశిధర్ లక్కిరెడ్డిపల్లి ఓబులేసు బిజెపి నాయకులు కృష్ణ మండల అభివృద్ధి అధికారి రెడ్డయ్య బిరుదు బాబయ్య కావాలి ఆంజనేయులు మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణముఖి నదిపై భూబకాసురుల కబ్జా... నదిని పూడ్చి ప్లాట్ల వ్యాపారం!"



ప్రజాభూమి, ప్రతినిధి తిరుపతి రూరల్ 14 తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలో భూబకాసురుల అక్రమ కార్యకలాపాలు రోజు రోజుకి మితిమీరుతున్నాయి. ముఖ్యంగా తిరుపతి నుండి తనపల్లి వెళ్లే దారిలో పవిత్రమైన స్వర్ణముఖి నదిని లక్ష్యంగా చేసుకుని భారీ స్థాయిలో అక్రమ భూకబ్జాలు జరుగుతున్నాయి. సాధారణంగా డీకేటీ భూములను ఆక్రమించడం ఒక సమస్యగా ఉంటే, ఇక్కడ పరిస్థితి మరింత భయంకరంగా మారింది. నదిని పూర్తిగా పూడ్చివేస్తూ దాదాపు 20 అడుగుల లోతు వరకు మట్టి నింపి, దానిపై వెంచర్ల పేరుతో ప్లాట్లుగా మార్చడం జరుగుతోంది. ఈ వ్యవహారాన్ని స్థానిక ప్రజలు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే స్వర్ణముఖి నది చాలా భాగం ఆక్రమణలకు గురైందని, ఇంకా ఇదే విధంగా కొనసాగితే నది ఆనవాళ్లే లేకుండా పోయే ప్రమాదం ఉందని వారు చెబుతున్నారు. అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే, ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన గ్రామపంచాయతీ, రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధ్యత గల శాఖల నిర్లక్ష్యం వల్ల భూబకాసురులు మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ భూకబ్జాలను అరికట్టాలని, స్వర్ణముఖి నదిని రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే భవిష్యత్తులో పర్యావరణానికి, ప్రజల జీవన విధానానికి తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 16 నుండి ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు నిర్వహించాలి-కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజాభూమి,

ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు దక్కించుకున్న అందరూ ఈ నెల 16నుండి దుకాణాలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు పొందిన వారికి సోమవారం సాయంత్రం కమిషనర్ తాళాలు అందించి దుకాణాల నిర్వహణ నియమాలను తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈట్ స్ట్రీట్ నందు దుకాణాలు పొందిన అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి వ్యాపారాలు నిర్వహించాలని తెలిపారు. మీకు కేటాయించిన ఆహార పదార్థాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. దుకాణ దారులు నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని తెలిపారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వినియోగించరాదని, అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు. ఆహార పదార్థాలతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తడి, పొడి చెత్త బుట్టలను వినియోగించాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించరాదని తెలిపారు. 24గంటలు సిసి కెమెరాల నిఘా ఉంటుందని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట విమానాశ్రయంలో రేఖ గుప్తాకి ఘనస్వాగతం లభించింది.



ప్రజా భూమిప్రతినిధి రేణిగుంట .

డిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి రేఖాగుప్తాకి ఘన స్వాగతం మంగళవారం సాయంత్రం , తిరుపతి విమానాశ్రయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలానంద జిల్లా అధ్యక్షులు శ్రీ సామంచి శ్రీనివాస్ మరియు బిజెపి ముఖ్య నాయకులు కలిసి రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ ఆహ్వానం పలకడం అయినది తదుపరి వారు తిరుమలకు వెళ్లారు.

# అమ్మ అనాధ మహిళ వృద్ధాశ్రమం రజతోత్సవ సౌరభం

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

తొట్టంబేడు మండలం అమ్మ అనాధ మహిళా వృద్ధాశ్రమం శివనాధపురం శ్రీకాళహస్తి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రషతోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగినది.




సుఖ బ్రహ్మాశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీ విద్యా స్వరూపానందగిరి స్వాములవారు అమ్మ విగ్రహానికి పూజ నిర్వహణతో కార్యక్రమం ప్రారంభమైనది. ఈ కార్యక్రమం అమ్మ ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు పి భూలక్ష్మి అధ్యక్షతన మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పూజతో నివాళులర్పిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సరోజమ్మ,సరస్వతమ్మల పర్యవేక్షణలో ఈ రజతోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ పాల్గొన్నారు. ఈ పాతికేళ్ల సేవా ప్రస్థానంలో ఎదుర్కొన్న ఒడిదుడుకుల గురించి ఎలా లక్ష్యం సాధించారో పి.భూలక్ష్మి మేడం వివరించారు. ఈ సందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ అనాధ మహిళ వృద్ధులకు చేసిన సేవను కొనియాడుతూ ఆశ్రమానికి మూల స్తంభాలైన అక్కా చెల్లెళ్ళు సరోజమ్మ,సరస్వతమ్మ, భూలక్ష్మి లను ప్రశంసించారు. చిన్నారి రూపచందన నృత్య ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను దుస్సాలువ , జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ. డా. సిపాయి సుబ్రహ్మణ్యం , శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ,బిజెపి నాయకురాలు కండ్రిగ ఉమ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మ్యాగీ క్లారా , మాజీ పాలకమండలి సభ్యురాలు ప్రమీలమ్మ , గౌరవ సలహాదారు జయంతి జయకర్,చెన్నై ప్రముఖ చిత్రకారులు కె.దామోదరాచారి చంద్రబాబు, న్యాయవాది రాజేశ్వరరావు, యోగ మాస్టర్ కిరణ్ కుమార్, అమ్మ ఆశ్రమం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అంబేద్కర్ . సేవలను స్మరించుకున్నారు. దేశానికి ఆయన అందించిన రాజ్యాంగం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ . భారతదేశానికి సమానత్వం, సామాజిక న్యాయం అందించిన మహనీయుడని తెలిపారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి హక్కులు కల్పించిన గొప్ప దూరదృష్టి గల నాయకుడని పేర్కొన్నారు. విద్య, సమానత్వం, స్వాభిమానంపై అంబేద్కర్ చూపిన మార్గాన్ని యువత అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. కుల వివక్షను నిర్మూలించి సమాజాన్ని సమానంగా తీర్చిదిద్దడంలో అంబేద్కర్ ఆలోచనలు ప్రస్తుత కాలంలో మరింత అవసరమని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి ఏరియా అధ్యక్షులు శివ, అభి, నరసింహ, నిఖిల్, సిద్ధార్థ, శ్యామ్ తదితర విద్యార్థులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పాకాల లో అగ్నిమాపక వారోత్సవాలు

## -:అగ్నిమాపక అధికారి శివ శంఖర్ రెడ్డి..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం, స్థానిక అగ్నిమాపక కేంద్రంలో మంగళవారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవా లు నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక అధికారి శివ శంఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల పంచాయతీలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు.



అదేవిధంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు,నివారించే పద్ధతుల తెలిపే కరపత్రాలను కూడా ప్రజలకు పంపిణీ చేశారు. ఈ అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాధారణ జాగ్రత్తలలో భాగంగా ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇంట్లో ఉన్న చిన్న పిల్లలకు అగ్గిపెట్లు,లైటర్లు,టపాకాయలు,ఎలక్ట్రికల్ సామాగ్రి,ఇతర మండే పదార్థములు ఏవి కూడా అందుబాటులో ఉంచరాదని తెలిపారు. అనుకోకుండా జరిగే అగ్ని ప్రమాదాలకు ముందుగానే కొంత నీటిని మీ ఇంటిలో నిల్వ చేసుకోవాలని తెలిపారు. ఇంట్లో వంటింటి క్రింద పై భాగాలలో గాలి,వెలుతురు ఉండేటట్లు చూసుకోవాలని,సిలిండర్ విషయంలో తగు జాగ్రత్తలు కూడా తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ లీక్ అవుతున్నట్లు మీకు తెలిసిన వెంటనే రెగ్యులేటర్లను ఆపివేయాలని తెలిపారు. వంట చేసేటప్పుడు నూలు బట్టలు ధరించాలనితెలిపారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు విలువైన వస్తువులు గూర్చి సమయాన్ని వృధా చేసుకోకుండా వాటి కొరకై తిరిగి లోనికి ప్రవేశించరాదని తెలిపారు. విద్యుత్ పరికరాలకు నిప్పంటుకున్నప్పుడు నీళ్లతో ఆర్పవద్దని దీనివల్ల కరెంటు షాక్ కు తగిలి ప్రాణాపాయము కలగవచ్చునని తెలిపారు. అలా కాకుండా వెంటనే కరెంటును ఆఫ్ చేయాలని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే పట్టణ అగ్నిమాపక కేంద్రానికి గాని 101 కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది శరత్ చంద్రరెడ్డి, ఆరోన్,పయణి, రామకృష్ణ,హేమకుమార్, నాగార్జున,వేణు రెడ్డి,దామోదరం,శ్రీనివాసులు,సిబంది,తదితరులు పాల్గొన్నారు.

# నారీ శక్తి వందన్ అధినియం ర్యాలీ ని జయప్రదం చేయండి

## -కోలా ఆనంద్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

దశాబ్దాల నటి మహిళలకు పార్లమెంటు మరియు అసెంబ్లీలలో 33 % మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రియతమ ప్రధాన మంత్రివర్యులు లినరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ నెల 16వ తేదీన పార్లమెంటులో చర్చకు వస్తున్న సందర్భంగా ఆ బిల్లుకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో ర్యాలీ తేది : 16.04.26 ఉదయం 8 గంటలకు శ్రీకాళహస్తి పట్టణంలోని బేరి వారి మండపం నుండి ప్రారంభమై నాలుగు వీధులలో జరగను. కావున ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి సభ్యులు , మహిళలు, కార్యకర్తలు పాల్గొని మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా సంతకాల సేకరణ మరియు ర్యాలీ ని జయప్రదం చేయవలసిందిగా కోరుకుంటున్నాము.

# ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రికి చికిత్స పొందుతూ మృతి చెందాడు. సత్యవేడు మండలం వెంకటపురానికి చెందిన రవీంద్ర 30 మండలంలోని చిన్న పాండురు నుంచి తన ద్విచక్ర వాహనంలోనీ మీ ఇంటికి వెళుతుండగా మధ్య మార్గంలో వడ్డీ పాలెం సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్ర గాయాలు పాలైన విషయం తెలిసిందే! చెన్నైలోనూ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతి చెందిన రవీంద్ర కు భార్య ఓ కుమారుడు కూతురు ఉన్నారు. అతను మరణంతో వెంకటాపురం (రాజగోపాల్ పురం) గ్రామం విషాదఛాయల అమలుకున్నాయి.

# గ్రామసభల నిర్వహణలో నిర్లక్ష్యం.. అధికారులను సస్పెండ్ చేయాలి

## జనసేన నాయకుడు పసుపులేటి కళ్యాణ్



ప్రజాభూమి, సిద్దవటం : 1995 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఏప్రిల్ 14న తప్పనిసరిగా నిర్వహించాల్సిన గ్రామసభలను అధికారులు గాలికొదిలేశారని జనసేన పార్టీ యువ నాయకుడు పసుపులేటి కళ్యాణ్ మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా, కేవలం రికార్డుల కోసమే తూతూమంత్రంగా సభలు నిర్వహిస్తూ ఫోటోలకు పరిమితమవ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో గ్రామాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ఈ చట్టాన్ని తుంగలో తొక్కిన పంచాయతీ సెక్రటరీలు, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఎంపీడీవోలు, డి.ఎల్.పి.ఓలు మరియు డి.పి.ఓలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిర్లక్ష్యాన్ని సహించకుండా, సంబంధిత అధికారులకు మెమోలు జారీ చేసి, వారిని విధుల నుండి సస్పెండ్ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# అగ్ని భద్రత పై అవగాహన పెంచుకోవాలి

## ఫైర్ ఆఫీసర్ గుణశేఖర్ రెడ్డి



ప్రజా భమి బ్యూరో అన్నమయ్య

ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ఫైర్ ఆఫీసర్ గుణశేఖర్ రెడ్డి పేర్కొన్నారు లక్కిరెడ్డిపల్లి అగ్నిమాపక కార్యాలయం నందు అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని గృహములలో వస్తువులను అలమహార్లలో సెల్పులలో సక్రమంగా ఉంచుకోవాలని చిన్నపిల్లలకు అగ్గిపెట్టెలు రైటర్లు టపాకాయలు ఇతర మండే పదార్థాలు ఏవి అందుబాటులో లేకుండా చూసుకోవాలని కాల్చిన సిగరెట్లు బీడీలు అగ్గిపుల్లలు ఆర్పకుండా అజాగ్రత్తగా పార వేయరాదని ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగితే ఆర్పటానికి ఎల్లవేళలా నీటిని ఇంటి లో నిల్వ చేసుకోవాలని వంటగది లో వెలుతురు ఉండేటట్లు చూసుకోవాలని ఎల్పిజి గ్యాస్ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేసుకోవాలని గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్ ఆపివేయాలని సూచించారు అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ 135 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ పఠాన్ షాదల్లా మైనార్టీ నాయకులు ఆరిఫుల్లా మైనార్టీ నాయకులు మసూద్ మైనార్టీ నాయకులు గోరా కాంటాక్ట్ రాజు అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ రూపశిల్పి కి 135వ జయంతి వేడుకలు

## -బి. డాక్టర్ మార్గాల రవి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాజ్యాంగ రూప శిల్పి కి ఘనంగా 135వ జయంతి వేడుకొలను నిర్వహించిన,డాక్టర్ మర్ధాల రవిబాబు మంగళవారం(14-04-2026) తిరుపతి జిల్లా రేణిగుంట మండలం దిగు మల్లవరం అంగన్వాడి కేంద్రం నందు ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ,రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్ధాల రవిబాబు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అయినా నాటి నుంచి నేటి వరకు దళితులకు బహుజనలకు సమన్యాయం జరగలేదని ఇప్పటికి కూడా ఎన్నో దళిత గ్రామాలకు స్మశానవాటి కలు, లేవని ఒకవేళ స్మశాన వాటికలు ఉన్న వాటికి సరైన దారి లేక ఎన్నో అవస్థలు పడుతున్నారని, అలాగే మారుమూల గ్రామాల్లోని పేద ప్రజలకు సరైన దారి సౌకర్యం లేకుండా ఆసుపత్రులకు వెళ్లాలంటే జోలులలో మూసుకుని పోయే పరిస్థితి నేటికి కూడా మనం చూస్తున్నాం అంతేకాకుండా సరైనటువంటి త్రాగునీరు లేకుండా ఎన్నో గ్రామాలు ఫ్లోరోసిస్ వ్యాధులతో బాధపడుతున్నారని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు దళిత బిసి ప్రజా ప్రతినిధులు మంత్రులు ఆ గ్రామాల పైన శ్రద్ధ చూపి, అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షిస్తు నన్నారు, అనంతరం అంగన్వాడి పిల్లలకు ,పలక బలపాలు ,ప్యాకెట్, చాక్లెట్లు పంపిణీ చేసి జై భీమ్ అంటూ నినాదాలతో, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి బొబ్బిలి రెడ్డి ,సంస్థ మెంబర్ బి వెంకటేశ్వర్లు ,ఆవుల రాజశేఖర్, రెడ్డి ,సుబ్రహ్మణ్యం అంగనవాడి టీచర్ గీత ,చెంగమ్మ తదితరులు పాల్గొన్నారు .



# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు.

అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.ప్రభాకర్ , సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి .శశి కుమార్ పేర్కొన్నారు. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గూడూరు సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు అని కొనియాడారు. బడుగు , బలహీన వర్గాల అభ్యునతి కోసం ఆయన ఎంతో కృషి చేశారు అన్నారు. మహిళల అభ్యునతి కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మహనీయుడు అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శప్రాయంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు. సి జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ , బిల్డింగ్ వర్కర్స్ సంఘం జిల్లా నాయకులు మీరా భాయ్, సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , మున్సిపల్ వర్కర్స్ నాయకులు రాఘవులు , సంపూర్ణమ్మ , ప్రజా నాట్య మండలి నాయకులు గోపాల్ , వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే పనిచేస్తున్నా...

- మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు
- పాలకొల్లులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

భారతదేశం గర్వించదగ్గ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే పనిచేస్తున్నానని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని పాలకొల్లులో ఘనంగా జరిగిన వివిధ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. స్థానిక యడ్లబజారు ప్రాంతం డాక్టర్ అబ్దుల్ కలాం హెల్త్ పార్క్ ప్రాంతంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహ రూఫ్ షెల్టర్ , సుందరీకరణను మంత్రి నిమ్మల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి అంటే పెద్ద పండుగ వంటిదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశ దిశ, దశ , దిక్సూచి లాగా పని చేస్తుందన్నారు. విభిన్న కులాలు, మతాలు, భాషలు, ప్రాంతాలు ఉన్నప్పటికీ ఏకత్వంగా మెలిగాల రాజ్యాంగ రచన అంబేద్కర్ మేధాసంపతికి నిదర్శనం అన్నారు. ఆయన ఆశయాలు కనుగొనంగానే నాడు ఎన్టీఆర్, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు దళిత వర్గాల అభివృద్ధి సంక్షేమానికి పాలన అందిస్తున్నారన్నారు. అంబేద్కర్ వాదిగా, అభిమానిగా ఆయన 125వ జయంతి వేడుకలను పాలకొల్లు నియోజకవర్గంలో సంవత్సరం పాటు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు గుర్తు చేశారు. అంబేద్కర్, మదర్ థెరీసా స్ఫూర్తితోనే నా తండ్రి ధర్మారావు పేరిట సేవా సంస్థను ఏర్పాటు చేసి గత 20 ఏళ్లుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలతో 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు దళిత గ్రామాలు, వార్డుల్లో రాత్రి బస చేసి దళిత వర్గాల ప్రజలతో మమేకమై వారి అవసరాలు తెలుసుకొని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పెద్ద ఎత్తున రోడ్లు, డ్రైన్లు వంటి అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. 2024 లో మూడోసారి ఎమ్మెల్యేగా గెలవడంతోపాటు మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి పనిగా ఆర్య పేటలో అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల రూఫ్ షెల్టర్ నిర్మాణ పనుల్లో శ్రమదానం చేయడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో ఈ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహ తో పాటు చందపర్రు, చింతపర్రు గ్రామాలు, పాలకొల్లు పట్టణంలో విద్యుత్ సబ్స్టేషన్ వద్ద గల విగ్రహాలకు రూఫ్ షెల్టర్లు బాధ్యత తీసుకున్నాను అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్, జ్యోతి రావు పూలే విగ్రహాలకు అవసరమైన విషయం నా దృష్టికి తీసుకువస్తే సుందరీ కరణ గా రూఫ్ షెల్టర్ ఏర్పాటు చేస్తానని మంత్రి రామానాయుడు హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, బోనం చిన్నబాబు, కోడి విజయభాస్కర్, కర్నేన గౌరనాయుడు బత్తుల మేరీ నిర్మల కుమారి, ముప్పిరి సత్యనారాయణ, ఆనంద్, మద్దా చంద్రకళ, పసుపులేటి రాజేష్ ఖన్నా, ఉందుర్తి సురేష్, పాముల రజనీ కుమార్, దాసరి రత్నం రాజు, తులా రామలింగేశ్వరరావు, ధనాన్ని సూర్య ప్రకాష్, షేక్ షీలార్, మీసాల రాము, బిట్ట లక్ష్మీనారాయణ, విన్నకోట గోపి, కొల్లి ప్రసాద్, జయానంద్, బీరా కిరణ్ కుమార్,ముత్తబత్తుల దొరబాబు,పసుపులేటి జేమ్స్,సబ్బితి వెంకటరెడ్డి,బొంతు తిరుమల రావు,కోలాటి పెద్దిరాజు,నవ చైతన్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో, పదో వార్డు మార్కుపేటలో, 27వ వార్డు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవనం ప్రాంతంలో, చందపర్రు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు మంత్రి నిమ్మల పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## సారా నియంత్రణపై కట్టుదిట్ట చర్యలు

-ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

మంగళవారం నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ను ఏలూరు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ. ఆవులయ్య సందర్శించి రికార్డులను పరిశీలించి, సిబ్బందితో సమావేశమై పనితీరును సమీక్షించారు. చట్టవిరుద్ధ సారా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అవగాహన కార్యక్రమాలను విస్తరించాలని ఆదేశించారు. "నవోదయం 2.0" ద్వారా సారా నివారణలో ఫలితాలు సాధించామని, మానివేసిన వారికి "ఉన్నతి", "శ్రీనిధి" పథకాల ద్వారా వడ్డీ రహిత రుణాలు ఇచ్చి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. సారా ఆరోగ్యానికి హానికరమని ప్రజలకు విస్తృతంగా చైతన్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఏ. మస్తానయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పైడిమెట్ట జగ్జీవన్ రామ్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

భారత రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షులు డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామంలో పెద్దలు దున్నా దుర్గారావు, కొప్పాక జవహర్, విత్తం నాని, కొడమంచిలి చంద్రశేఖర్,దేవరపల్లి రమేష్ (ప్రెసిడెంట్) పైడిమెట్ట జగ్జీవన్ రామ్ కమిటీ తరుపున జొన్నకూటి అశోక్ కుమార్,కొప్పాక మధుబాబు, కొల్లి చిన్నబాబు, కొడమంచిలి విమల్, విద్యార్థులు మరియు బాల, బాలికలు అందరూ కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాస్టారు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని జ్ఞాన దినోత్సవం (రోజు)గా గుర్తించిందని కొనియాడుతూ అంబేద్కర్ మరియు జగ్జీవన్ రామ్ దళితులకు రెండు కళ్ళు వంటి వారిని మరొక్కసారి గుర్తు చేశారు.

## అన్నదాన ట్రస్ట్‌కు విరాళం.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీభీమేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ కు కాకినాడ వాస్తవ్యులు కట్టా గాలేశ్వరరావు భారీ విరాళం అందించారు.ఈమేరకు మంగు శ్రీమాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి నిత్య అన్నదాన ట్రస్ట్ కు లక్షా,ఒక వెయ్యి 150 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా దాత గాలేశ్వరరావు కి ఆలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వహణాధికారిణి అల్లు వెంకట దుర్గ భవాని స్వామి వారి ఫొటో, ప్రసాదం అందచేసారు.

# పేదల ఆరోగ్య భద్రతకు సీఎం సహాయ నిధి అండ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

నూజివీడు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వైద్యం చేయించుకున్న 90 మంది బాధిత కుటుంబాలకు సుమారు రూ.48.90 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి వర్చువల్ ద్వారా పంపిణీ చేశారు. చాట్రాయి మండలం 24 మందికి, ఆగిరిపల్లి మండలం నుండి 23 మందికి , ముసునూరు మండలం నుండి 18 మందికి, నూజివీడు రూరల్ 16 మందికి మరియు పట్టణ నుండి 9మంది లబ్ధిదారులు ఈ సహాయం పొందారు. ఇందులో



జి. పద్మావతికి రూ.12 లక్షల చెక్కు మంజూరు కావడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎం సహాయ నిధి కీలకంగా నిలుస్తోందని, ఎవరూ డబ్బుల లేమితో వైద్యం కోల్పోకుండా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా బిల్లులు సమర్పించి ఈ నిధిని పొందవచ్చని తెలిపారు. బాధిత కుటుంబాలు ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే శ్రీనివాసరావు, బర్మ ఫణి బాబు,నక్కన బోయిన వేణు, ఆరేపల్లి శ్రీనివాసరావు, ఒరుగు పంగిడియ్య, బెక్కం శ్రీనివాసరావు, వీర బత్తిన జోషి బాబు, పొన్నం రవికిరణ్, నలజాల హరిబాబు లబ్ధిదారులు మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతికి డిఎన్ఎఫ్ ఆర్థిక సహాయం.

- గొల్లపాలెం ఉడావారిపేటకు 24 వేలు అందజేత.
- పూలమాలలు వేసి నివాళులర్పించిన దేగల అబ్బు.

ప్రజా భూమి ప్రతినిధి-కాజులూరు

అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని జరిపించే సేవాకార్యక్రమాలకు తన వంతు సహాయంగా దేగల నాగేంద్ర ఫౌండేషన్ తరఫున 24 వేలు రూపాయలు అందజేశారు. ఈమేరకు మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు దేగల నాగేంద్ర తన ఫౌండేషన్ తరఫున గొల్లపాలెం ఊడవారి పేటలో 24,000 ఆర్థిక





సహాయాన్ని ఆయన తండ్రి డేగల సత్యనారాయణ చేతులమీదుగా అందజేశారు. ఈసంర్భంగా సత్యనారాయణ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి దానిని వాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం విశ్వవ్యాప్తంగా మార్గదర్శకమై నిలిచిందని పేర్కొన్నారు. కేవలం ఆయన విగ్రహాల్ని పూజించడమే కాకుండా ఆయన ఆశయాలు సిద్ధాంతాలను యువత ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో పలువురు పాల్గొని విజయవంతం చేసారు

# వెలుగు వీఓఏలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీతో సేవలు వేగవంతం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న వెలుగు సంఘాల సహాయకులు, వీఓఏలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. రావులపాలెం శ్రీకృష్ణదేవ రాయ కాపు కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామస్థాయిలో పనిచేస్తున్న వీఓఏలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్యమైన వంతు వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన డేటాను వేగంగా, ఖచ్చితంగా సేకరించడానికి



స్మార్ట్ ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న 51 మంది వీఓఏలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగింది. మొబైల్ ఫోన్లతో పాటు స్క్రీన్ గార్డ్, ఛార్జర్, ఫోన్ కవర్, పౌచ్ వంటి అవసరమైన ఉపకరణాలను కూడా అందజేశారు. స్మార్ట్ ఫోన్ల వినియోగంతో ప్రభుత్వ సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా లబ్ధిదారులకు చేరుతాయని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవల నాణ్యతను మెరుగుపరచడంలో ఈ చర్యలు సహాయకరంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, అధికారులు, వీఓఏలు పలువురు గ్రామస్థులు హాజరయ్యారు.

# పోషకాహారంతోనే.... చిన్నారులకు భవిష్యత్

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే పౌష్టికాహారం.. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరమైన పెరుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని, పోషకాహారంతోనే చిన్నారులకు ఉజ్వల ఏర్పడుతుందని, ఐసిడిఎస్ సీడీపీఓ మల్లిక అన్నారు. మండలంలోని రామవరం పంచాయతీ పరిధిలోని సోములగూడెం గ్రామం వద్ద పోషణ పక్వాడా కార్యక్రమాన్ని అంగన్వాడీ లు మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే పౌష్టికాహారం.. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరమైన పెరుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని, పోషకాహారంతోనే చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. గర్భిణుల నుంచి రెండేళ్లలోపు చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, విద్యా విషయాలపై



అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణి, బాలింత, చిన్నారికి సరైన పోషకాహారం అందేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. పిల్లల ఎత్తు, బరువులను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, పోషకాహార లోపం ఉన్న వారికి అవసరమైన విటమిన్ టాబ్లెట్లు, నాణ్యమైన ఆహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్నామని పేర్కొన్నారు. సర్పంచ్ కారం. బుచ్చమ్మ, లక్షిఅయ్యి, నాగిరెడ్డి, అంగన్వాడి టీచర్స్ రమదేవి, పుష్పవతి, ముత్తమ్మ, రమదేవి, అరుణ, ఆశావర్కర్ లు ముత్తమ్మ, దుల, రమదేవి, అర్జమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి.

-పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాల పంపిణీ.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతిని నిర్వహించారు. బుట్టాయగూడెం హై స్కూల్ సెంటర్లో భారతీయ జనతా పార్టీ జండా స్థూపం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో యువత తమ లక్ష్యాలను సాధించాలని కోరారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోసూరి నరేష్ మాట్లాడుతూ విద్యావంతులైన యువత దేశ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి వంకా కాంచనమాల, నందిన సతీష్, దయ్యాల రామాంజనేయులు, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి గూ ట్ల ధర్మరాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు గూట్ల బాల సాయి ప్రసన్న, మేడ్ని కృష్ణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయానికి దిక్సూచి - రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలంలోని వడ్లమాను, రాజవరం గ్రామాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆ గ్రామాల స్పెషల్ ఆఫీసర్ భవాని ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు. భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడిగా నిలిచిన డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వంశీ, భూషణం, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## రోడ్డు ప్రమాదంలోని సురేష్ కు అండగా ఉంటా

-చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట



కామవరపుకోట మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెక్కలపు సూర్యనారాయణ కుమారుడు నెక్కలపు సురేష్ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలుకి ఫ్రాక్చర్వటం అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ కు అంబులెన్స్ చేరుకున్న సురేష్ ను కలిసి పరామర్శించారు. భయపడవద్దు నీకు అండగా నేనున్నానంటూ ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలి వెళ్లారు. త్వరగా కోలుకోవాలని తాడిచెర్ల చెందిన సీనియర్ నాయకులు అబ్బూరి లక్ష్మీనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

## సమానత్వ దీప్తి అంబేద్కర్

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆయన 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాడి నరసింహారావు, రొంపిచర్ల గిరిధర్, బి.డి. రవికుమార్, నక్కన బోయిన వేణు, మడుపల్లి గోపాల్, పామర్తి నరసింహారావు, ఆరేపల్లి శ్రీనివాసరావు, సిహెచ్ విక్టర్ బాబు, చౌటుపల్లి సురేష్ కుమార్, అంకం వెంకటేశ్వరరావు, విల్సన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి దేశానికి అమూల్యమైన సేవలు అందించారని, సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి మహత్తర విలువలను ఆయన జీవితాంతం ప్రచారం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఇండియన్ గ్యాస్ అధినేత పాలడుగు శ్రీనివాసరావు మజ్జిగను పంపిణీ చేయగా, ఖాజా కిషోర్ స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన ఆశయాలను అనుసరిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## వాడ వాడన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక

మండల పరిధిలోని నెల్లిపాక , తోటపల్లి ,లక్ష్మీపురం , గౌరిదేవిపేట , ఏటపాక గ్రామాలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.లక్ష్మీపురంలో జరిగినటువంటి వేడుకలలో అతిథిలుగా పాల్గొన్న ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్, ఏటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు, యం.పి.డి.ఓ విజయ్ దత్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు పాల్గొన్నారు .ఈ సందర్బగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు కేవలం ఒక కులానికో, వర్గానికో కాదని కులమతాలకు అతీతంగా ఆయన ఆలోచించి అన్ని వర్గాలకు న్యాయం చేశారని , మహిళలకు సమాన హక్కులు కల్పించేలా కృషి చేసారని , భారతదేశానికి అత్యున్నతమైన మరియు ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించినారని , అయన ఆశయాలైన స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం కలిగిన సమాజ నిర్మాణానికి మనల్ని మనం పునరంకితం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనితి మధు , ఉండేటి మోహన్ రావు , పనితీ భూపతిరావు, కొట్టే రవీంద్ర , కట్ట వెంకటరమణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు, రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామ కొండబాబు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా తాడిపూడిలోని ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ ఆశయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్దన రాధాకృష్ణ, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.



# ఫెర్టిలిటీ సంరక్షణపై 'జననీ యాత్ర' అభినందనీయం : కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

గ్రామీణ ప్రాంతాల్లో ఫెర్టిలిటీ సంరక్షణపై అవగాహన పెంపు, సమర్థవంతమైన వైద్య సేవలను ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో ఒయాసిస్ ఫెర్టిలిటీ చేపట్టిన 'జననీ యాత్ర'ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. మంగళవారం జననీ యాత్ర రావులపాలెం చేరిన సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలుసుకుని తమ సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అనపర్తి టీడీపీ పరిశీలకులు ఆకుల రామకృష్ణతో కలిసి యాత్రను



జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో జనాభా తగ్గదలపై ముఖ్యమంత్రి హెచ్చరికలు చేస్తున్న నేపథ్యంలో, యువ జనాభా తగ్గిపోకుండా ముందస్తు చర్యలు అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జననాల రేటు 1.7కి పడిపోవడం భవిష్యత్తులో సామాజిక, ఆర్థిక సవాళ్లకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలను కలిగి ఉండాలని ముఖ్యమంత్రి సూచిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫెర్టిలిటీ సమస్యలను తొందరగా గుర్తించడం, సరైన ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి, వైద్య సలహాలు అనుసరించడం అవసరమని ఆయన వివరించారు. ఈ యాత్ర ద్వారా గ్రామీణ కుటుంబాలకు మెరుగైన అవగాహన కలిగి ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2009లో ప్రారంభమైన ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ దేశవ్యాప్తంగా 19 నగరా ల్లో 31 కేంద్రాల ద్వారా సేవలు అందిస్తూ, లక్షకు పైగా శిశువుల జననంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఐవీఎఫ్, ఐయూఐ వంటి ఆధునిక చికిత్సలతో పాటు సమగ్ర ఫెర్టిలిటీ సేవలను అందిస్తున్న ఈ సంస్థ గ్రామీణ ప్రాంతాలకు తమ సేవలను విస్తరించేందుకు చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు.

# బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

### ఆ మహనీయుని ఆశయ సాధనకై మనం అందరం పనిచేయాలి - చిర్ల

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి, అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు కలిసి రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోనసీమ ముఖద్వారం వద్ద ఆయన జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇందిరా కాలనీ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అక్కడి నుంచి కొత్తపేట రెడ్డప్ప వారి పేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు , ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

# మద్దాల వారిపేట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం



అమలాపురం మద్దాలవారిపేటలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అమలాపురం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయేల్ కుడుపూడి సూర్యనారాయణ రావు,రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాస రావు ,వంటెద్దు వెంకన్నాయుడు , ఎఈసి మెంబర్ కుడుపూడి భరత్ ,పట్టణ అధ్యక్షులు సంసాని నాని,రూరల్ జడ్పీటీసీ పందిరి శ్రీహరి ,మాజీ కౌన్సిలర్ నాగవరపు వెంకటేశ్వరరావు మాజీ మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి సత్యనగేంద్రమణి, మేండి రమేష్, గూటం సాయ్,మాకే సిద్దు, ములపర్తి వెంకటేశ్వర రావు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

డా.బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజక వర్గం ఉప్పలగుప్తం మండల ఎంపిపి దంగేటి అచ్యుత రాంబాబు అధ్వర్యంలో ఎంపిడిఓ ఆఫీస్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అమలాపురం నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ జడ్పిటిసి గెడ్డం సంపత్ రావు. మాజీ సర్పంచ్ కడిమి చిన్నవరాజు, మోటురి సత్యం కాపు. పినిపే జయరాజ్. పల్లం రాజు. నక్క సంపత్ పాల్గొన్నారు.

# కాజులూరు బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ ఘన నివాళులు

ప్రజాభూమి ప్రతినిది - కాజులూరు

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు, కాజులూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పిలుపు మేరకు, మంగళవారం కాజులూరు మండలంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ఎంపీటీసీ కొప్పిశెట్టి కృష్ణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు ముఖ్య అతిథులుగా విచ్చేశారు, కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణమూర్తి అంబేద్కర్ నిలువెత్తు శిలా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ





తొలుత జిల్లా ప్రజలందరికీ జై భీమ్ టీం సోదరులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల అభ్యున్నతికి మహిళల సాధికారత కు కార్మికులు అభివృద్ధి ఇలా ఏదైతే ఆ మహా నుభావుని కలలు ఉన్నాయో, అవిసహకారం అవుతూ ఈరోజు ప్రపంచం లోనే దేశం ఎదుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పినిపే సతీష్ చంద్ర చేతుల మీదుగా వృద్ధులకు ఫ్రూట్స్ రొట్టెలు పంపిణీ చేసారు .ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ , సాయి ,తలాటం అమ్మాజీ , కే శ్రీనివాసరెడ్డి , కోటి నాగేశ్వరరావు , పైడికొండల రామకృష్ణ , బండారు సత్యనారాయణ గారు కొప్పన లక్ష్మీ , నరాల దుర్గాప్రసాద్ , గుంటముక్కల మహేంద్ర కుమార్ ,పెద్దిరెడ్డి వీరభద్రం ,దేవు పట్టాభి , ఎం ఏడుకొండలు , దడాల త్రిమూర్తులు ,గీసాల భీమేష్ , పితాని సత్యనారాయణ పిల్లి బాలకృష్ణ ,నందుల వీరభద్రం తదితర పెద్దలు ఆయా గ్రామాలలో ప్రజలు కార్యకర్తలతో ఘనంగా జరుపుకొన్నారు.

# ప్రభుత్వ విప్ యనమల దివ్యను కలిసిన అన్నవరం ఈవో



ప్రజాభూమి ప్రతినిధి - తుని

అన్నవరం దేవస్థానం ఇన్ చార్జ్ ఈవో చక్రధరరావు, ప్రభుత్వ విఫ్ యనమల దివ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. లోవ ఈవో పెన్మత్స విశ్వనాధ రాజుతో కలిసి తేటగుంటలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చిన చక్రధరరావు.. యనమల దివ్యతో ప్రస్తుత ఆలయ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సకలసదుపాయాలు కల్పించాలని కోరారు.

# ప్రమాద సమయాలలో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా అగ్నిమాపక సిబ్బంది పాత్ర ఎంతో కీలకం

- అగ్నిమాపక సిబ్బంది అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి
- జెండా ఊపి జిల్లాలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్
- ఏప్రిల్ 14 నుంచి 20 వరకు జిల్లాలో అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

అగ్ని ప్రమాదాలు, వరదలు ఇతర విపత్తుల సందర్భాల్లో ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా విశేష సేవలు అందిస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ అగ్నిమాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రామరావుపేట జీఆర్టి హోటల్‌కు ఎదురుగా ఉన్న జిల్లా అగ్నిమాపక అధికారి కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అనంతరం అగ్నిమాపక సేవా దినోత్సవం (అమరవీరుల దినోత్సవం) సందర్భంగా గత సంవత్సర కాలంలో దేశ వ్యాప్తంగా అగ్నిమాపక శాఖలో పని చేస్తూ విధి నిర్వహణలో అమరులైన కేరళ ఫైర్, రెస్క్యూ సర్వీసెస్ కు సంబంధించిన ఫైర్, రెస్క్యూ ఆఫీసర్ సోనీ ఎస్. కుమార్, ఉత్తరప్రదేశ్ ఫైర్, ఎమర్జెన్సీ సర్వీసెస్ కు సంబంధించి డంగర్ సింగ్ త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి జిల్లా కలెక్టర్ అంజలి ఘటించారు. అనంతరం ఏప్రిల్ 14 నుంచి 20వరకు జరగనున్న అగ్నిమాపక వారసువాళ్లకు సంబంధించిన ప్రచార కరపత్రాలు, గోడపత్రికలను జిల్లా కలెక్టర్.. అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం అగ్నిమాపక శాఖ అధికారి కార్యాలయంలో ప్రదర్శించిన రెస్క్యూ ఎక్విప్మెంట్ ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. 1944 ముంబై డాక్ యార్డ్ పేలుడులో అమరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించడం, అగ్ని ప్రమాదాలు నివారణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం జాతీయ అగ్నిమాపక దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. అగ్ని ప్రమాదాలు, వరదలు అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అగ్ని మాపక సిబ్బంది విశేషమైన సేవలు అందిస్తు న్నారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ప్రమాదకర సమయాల్లో ప్రజల ప్రాణాలను రక్షించడం లో అగ్నిమాపక సిబ్బంది చురుకైన పాత్రను పోషిస్తున్నారని ఆయన తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఆయన తెలిపారు. ప్రతి ఏటా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం ద్వారా ప్రజలను అగ్ని ప్రమా దాల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమా పక సేవల శాఖ ఆధ్వర్యంలో "సురక్షిత పాఠ శాల, సురక్షిత ఆసుపత్రి, అగ్ని భద్రతపై అవగాహన ఉన్న సమాజం" అనే నినాదంతో 2026- జాతీయ అగ్నిమాపక దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. ప్రమాద సమయాలలో



ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర ఎంతో కీలకమన్నారు. కాకినాడ జిల్లాలో ఏడు అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయని వీటి ద్వారా జిల్లాలో ఎక్కడ ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే తమ సహాయక చర్యలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన పెంపొందించుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాముఖ్యంగా ఎక్కువమంది ప్రజలు సంచరించే షాపింగ్ మాల్స్, ఇతర పరిశ్రమలలో అగ్ని ప్రమాద భద్రతా చర్యలు మరింత పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రూ.22 లక్షల విలువైన పర్సనల్ ఎక్విప్మెంట్ ఇతర సామాగ్రిని జిల్లా అధికార యంత్రం సహకారంతో సమకూర్చడం జరిగిందన్నారు. భవిష్యత్తులోను సీఎస్ఆర్ నిధులతో ఇతర అవసరమైన మరిన్ని యంత్ర పరికరాలు సమకూర్చేందుకు తన వంతు బాధ్యతగా కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారులు వి.సుబ్బారావు, అదనపు అగ్నిమాపక అధికారి బి.ఏసుబాబు, సూపరింటెండెంట్ జీఎస్ఏ.వినాయక్, డీ. వీరబాబు, జీఆర్ఎస్కే. రెడ్డి, పి. సముద్ర రాజు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ లేబరేటరీస్ రూ.3.10 కోట్ల విరాళం

### మొదటి విడతగా 500 పరుపులు అందజేత




ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన వస్తువులను కాకినాడ ఒంటిమామిడికు చెందిన దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ సమస్థ రూ.3.10 కోట్ల విలువైన వస్తువులను విరాళంగా అందించినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ నేపథ్యంలో మొదటి విడతగా 500 పరుపులను కాకినాడ జిల్లాలో గల నాలుగు బీసీ హాస్టల్ కు అందించేందుకు సిద్ధం చేసిన వాహనాన్ని మంగళవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జెండా ఒకటి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న 8,500 మంది విద్యార్థులకు అవసరమైన వస్తువులను దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ సమస్థ రూ.3.10 కోట్ల విలువైన వస్తువులను విరాళంగా అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు అవసరమైన పరుపులు, ఎల్ఈడి ట్యూబ్ లైట్లు, సీలింగ్ ఫ్యాన్లు, దోమతెరలు, ఆర్ఓ ప్లాంట్లు, ఇన్వర్టర్లను రూ.3.10 కోట్లతో సమకూర్చారన్నారు. వీటిలో పరుపులు-5,635, ఎల్ఈడి ట్యూబ్ లైట్లు-1477, సీలింగ్ ఫ్యాన్లు-1157, దోమతెరలు -563, ఆర్ఓ ప్లాంట్లు -47, ఇన్వర్టర్స్ -49 ఉన్నాయన్నారు. ఈ వస్తువులన్నీ ఆయా సంక్షేమ వసతి గృహాలకు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ సమస్థ సమకూర్చిన వస్తు సామాగ్రి ద్వారా వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు మరింత సౌకర్యవంతంగా చదువుకునేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో సీపీవో పీ.త్రినాథ్, దివిస్ లేబరేటరీస్ ప్రతినిధులు దీప్స్ ప్రతినిధు ఆర్. సుధాకర్, హెచ్.ఆర్. హెడ్ ఆర్. బి.వాసు బాబు, మేనేజర్, దీప్స్ సీనియర్ ప్రతినిధులు, కె. తేజ, ఎన్.బాలకృష్ణ, బీసీ హాస్టల్స్ మేనేజర్లు పాల్గొన్నారు.

# మాజి జెడ్పీ వైఎస్ చైర్మన్ టిడిపి నేత చింతపల్లి వీరభద్రరావు మృతి

ప్రజాభూమి ప్రతినిది - రామచంద్రపురం

సీనియర్ టిడిపి నేత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు (79) మంగళవారం తుదిశ్వాస విడిచారు . వీరభద్రరావుకు ఇటీవల బ్రెయిన్ లో బ్లడ్ క్లాటు అయినా సందర్భంగా గత 15 రోజులు క్రితం కాకినాడలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో సర్జరీ చేయించుకున్నారు. ఆయనకు సర్జరీ చేసిన నాటినుండి కోమాలోకి వెళ్ళడంతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. వీరభద్ర రావు భార్య సీత గత 2023లో చనిపోగా, ఆయనకు ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సాయంత్రం 6 గంటలకు ఆసన్ బాధ గ్రామం ఆయన అంత్యక్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**పార్టీ పెద్ద దిక్కును కోల్పోయింది : వీరభద్రరావు**

మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేసినాటినండి ఏనాడు విమర్శలకు తావు లేకుండా తన రాజకీయ ప్రస్థానంలో ఒక మకుటం లేని మహారాజుగానే వెలిగారు. దీంతో తెలుగుదేశం పార్టీ పెద్దదిక్కుని కోల్పోయిందని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కూటమినాయకులు తమ సంతాపాన్ని తెలియజేశారు.

**వీరబద్దరావు రాజకీయ రంగ ప్రవేశం :** రామచంద్రపురం మండలం హాసన్ బాధ గ్రామా





నికి చెందిన చింతపల్లి వెంకటరత్నం కుమారుడు వీరభద్రరావు వ్యవసాయ కుటుంబంలో జన్మించి తండ్రి రాజకీయ నిస్వార్థ సమాజ సేవలో తనవంతుగా సేవాకార్యక్రమాలు చేస్తూ ఆయన1981 సంవత్సరంలో నాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంతం పద్మనాభం శిష్యునిగా రాజకీయ రంగం ప్రవేశం చేసి రాజకీయ మెళుకవులలో సామర్థ్యం పెంచుకొని అప్పట్లో తూర్పుగోదావరి జిల్లాలో నాన్ ట్రేడింగ్ రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షునిగాను, 1985 నుండి 1988 వరకు జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా పనిచేసారు. 1988 నుండి 1994 వరకు జిల్లా గ్రంథాలయ సంస్థ మెంబరుగా పనిచేసి 1989 నుండి 1991 వరకు రామచంద్రపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. 1901 నుండి 1994 వరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా పనిచేసిన వీరభద్రరావు. 1994 లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా ఎం.సి.టి.సి. ఎన్నికల్లో హసన్ బాద గ్రామం నుండి పోటీచేసి గెలుపొందారు. ఈయన రెండు పర్యాయాలు రామచంద్రపురం మండలం ఎంపిపిగా ప్రజలకు సేవలు అందించారు. 1997లో ప్రజల అభీష్టం మేరకు తెలుగుదేశం పార్టీలో చేరి 2000 సంవత్సరంలో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికలలో రామచంద్రపురం మండలం నుండి టిడిపి తరపున జెడ్.పి.టి.సి. అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. టిడిపి జిల్లా నాయకత్వం అప్పటి లోకసభ సీకర్ జి.ఎమ్.సి. బాలయోగి ప్రోత్సహంతో తూర్పుగోదావరి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో సైతం ఆయన సన్నిహితంగానే ఉండేవారు. తండ్రి వెంకటరత్నం క్రమశిక్షణలో నిజాయితీగా, నిస్వార్థ ప్రకాసేవ చేయడం అనేది ఆయన జీవిత ఆశయంగా కాగా రాజకీయాలను ఆయుధంగా వాడుకుని ధనార్జన చేయడం గాని, తప్పుడు పనులు చేయడంలో కాని ఆయన ఏనాడూ విమర్శలకు గురికాలేదు ప్రజల్లో ఉత్తమ నాయకునిగా మన్ననలను పొందగలిగారు. ప్రజల అవసరాలను తెలుసుకుని చేయగలిగిన సహాయ సహకారాలు సైతం అందించారు. ముఖ్యంగా నిరుపేద విద్యార్థులకు విద్య అభ్యసింపచేయ డానికి కృషి చేయడం ఆయనకు అత్యంత ప్రీతికరమైన అంశంగా చెప్పవచ్చు యువతకు



ప్రోత్సాహం అందించడం సేవాకార్యక్రమాల్లో పాల్గొనడంలో పేరు ప్రతిష్ఠతలను తెచ్చుకున్నారు. జిల్లాలోని ఉపాధ్యాయ. అధ్యాపక వర్గాల నుండి ఎంతో అభిమానాన్ని సైతం నాడు మన్ననలను పొందగలిగారు ఏనాడూ ఎవరి నుండి నాటి నుండి తుదిశ్వాస విడిచేవరకూ ఆయనపై విమర్శ అనేది లేకుండాతన రాజకీయ ప్రస్థానంలో వ్యవస్థకు ఉత్తమ లక్షణాలు కలిగిన నాయకత్వం ఎంతైనా అవసరం అని అభిప్రాయం ఆశయాలతో, నిస్వార్థంగా అందరిలోనూ ఉత్తమ వ్యక్తిగా గుర్తింపుపొందిన వ్యక్తిగా వీరభద్రరావు నిలిచారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనకు ద్రాక్షారామం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవివరించనుదని ఊహాగానాలు విపరీతంగా వచ్చినప్పటికీ ఆయనకు చివరిదశలో దక్కకుండా పోయింది దీంతో ఆయన కొంత మేర మనోవేదనకు గురైనట్లు అప్పట్లో సమాచారం.